http://www.agnidharanews.com

# అగ్నిధార

గురువారం 28 నవంబర్ 2024

నిజాల నిప్పు కణిక

పేజీలు : 5 వెల : 5/-

Published from Peddapalli Ciculated by Hyderabad, , , Sangareddy, jagityala, Rangareddy, Khammam,Medchal Medak Siddipet, Nalgonda, , warangal, Nizamabad







# సస్పెన్షన్స్..!

# సరెండర్స్...!!




- విధుల పట్ల నిర్లక్ష్యం
- కొనసాగుతున్న చర్యలు.
- ఆందోళనలో ఉద్యోగులు
- హర్షం వ్యక్తం చేస్తున్న ప్రజలు
- చక్కదిద్దీపనలో ఉన్నతాధికారులు..?
- ఉద్యోగుల తీరు మారాలంటున్న ప్రజలు

చేగొండ రవికుమార్ యాదవ్

అగ్నిధారన్యూస్, పెద్దపల్లిజిల్లా: పరిపాలనపై పట్టు కోసమా, అధికారుల నిర్లక్ష్యంపై కొరడా ఝులిపించడమే లక్ష్యమా... ఏది ఏమైనా పెద్దపల్లి జిల్లాలో సస్పెన్షన్స్ సరెండర్స్ పర్వం కొనసాగుతుంది.. పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష జిల్లాలోని అన్ని మండల కేంద్రాలతో పాటు గ్రామాలలో క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ కొంతమంది అధికారులలో నెలకొన్న అలసత్వం నిర్లక్ష్యం వదిలించేందుకు సన్మార్గంలో పెట్టేందుకు ప్రయత్నిస్తున్నారు. విధుల పట్ల అలసత్వం నిర్లక్ష్యం జవాబిదారితనం లేని ఉద్యోగులను మందలిస్తున్నారు, మార్పు తీసుకురావడానికి ప్రయత్నిస్తున్నారు. తీర్మారని ఉద్యోగుల భరతం పడుతున్నారు.విధులను నిర్లక్ష్యం చేస్తూ, సక్రమంగా నిర్వర్తించని, అధికారులను సరెండర్ చేస్తూ, సాకులు చెప్పి తప్పించుకునే ప్రయత్నం చేస్తున్న ఉద్యోగులపై సస్పెన్షన్ వేటు వేస్తున్నారు. వివరాలకు వెళితే పెద్దపల్లి జిల్లాగా ఏర్పడినప్పటి నుండి దాదాపు 8 సంవత్సరాలుగా ఇప్పటివరకు ఏడుగురు కలెక్టర్లు మారారు. గతంలో పనిచేసిన కలెక్టర్లు క్షేత్రస్థాయిలో పర్యటించిన క్షేత్రస్థాయిలో అధికారుల పనితీరుపై అంత క్షుణ్ణంగా పరిశీలించలేదనే ప్రజలు అంటున్నారు . అందుకు పూర్తిగా - మిగతా3లో



## సీఎం సాబ్ సమాధానం చెప్పండి


- రేవంత్‌కు కిషన్ రెడ్డి ప్రశ్నలు
- తెలంగాణలో ప్రాజెక్టుల అమలు కోసం సమర్థవంతంగా, ప్రొయాక్టివ్‌గా పనిచేయాలని ప్రధాని మోదీ సూచించారు
- ప్రజాసమస్యల మీద ఎప్పుడూ దృష్టి పెట్టాలని.. ప్రభుత్వంతో మాట్లాడి ఆ సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఆయన సూచించారు

న్యూఢిల్లీ

ప్రధాన మంత్రి నరేంద్ర మోడీని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి కలిశారు. తెలంగాణ రాష్ట్రానికి సంబంధించిన బీజేపీ పార్లమెంటు సభ్యులు, శాసనసభ్యులతో కలసి మోడీ దగ్గరకు వెళ్లారు కిషన్ రెడ్డి. ఈ భేటీ విశేషాలను ఆయన ప్రెస్ మీట్‌లో పంచుకున్నారు. తమకు కలిసే అవకాశం ఇవ్వాలని గత పార్లమెంటు సమావేశాల - మిగతా3లో

## మళ్లీ ఆపరేషన్ ఆకర్ష్

- రెండు పార్టీలకు చెందిన నేతలు మాటల యుద్ధానికి దిగుతున్నారు.
- లగచర్ల అల్లర్ల ఘటన వంటి అంశాలపై ఇప్పటికే బీఆర్ఎస్ దూకుడుగా వెళుతోంది
- మరో వైపు రేవంత్ రెడ్డి సైతం బీఆర్ఎస్ మాటల దాడికి ప్రతి దాడి చేస్తూనే ఉన్నారు
- పార్టీ ఫిరాయింపులపై హైకోర్టు ఇచ్చిన తీర్పుతో కాంగ్రెస్ ఇప్పటి దాకా పక్కన పెట్టిన ఆపరేషన్ ఆకర్ష్ కు పదును పెట్టనుందా అన్న చర్చ సాగుతోంది




హైదరాబాద్

తెలంగాణలో కాంగ్రెస్ - బీఆర్ఎస్ పార్టీల మధ్య రోజు రోజుకు పొలిటికల్ వార్ తీవ్రమవుతోంది. రెండు పార్టీలకు చెందిన నేతలు మాటల యుద్ధానికి దిగుతున్నారు. రేవంత్ రెడ్డి పాలనపైన, ఇచ్చిన హామీల అమలు, హైడ్రా పేరుతో అక్రమ కట్టడాల కూల్చివేత, ఇళ్లు కూలిన బాధితుల విషయాలు, లగచర్ల అల్లర్ల ఘటన వంటి అంశాలపై ఇప్పటికే బీఆర్ఎస్ దూకుడుగా వెళుతోంది. మరో వైపు రేవంత్ రెడ్డి సైతం బీఆర్ఎస్ మాటల దాడికి ప్రతి దాడి చేస్తూనే ఉన్నారు. అయితే ఇక ఇప్పుడు మళ్లీ ఆపరేషన్ ఆకర్ష్ కు కాంగ్రెస్ పార్టీ సిద్ధమవుతుందా అన్న చర్చ సాగుతోంది. పార్టీ ఫిరాయింపులపై హైకోర్టు ఇచ్చిన తీర్పుతో కాంగ్రెస్ ఇప్పటి దాకా పక్కన పెట్టిన ఆపరేషన్ ఆకర్ష్ కు పదును పెట్టనుందా అన్న చర్చ సాగుతోంది. కేసు పూర్వాపల్లోకి వెళితే.. తెలంగాణలో జరిగిన శాసన సభ ఎన్నికల తర్వాత గులాబీ పార్టీ బీఫాం అందుకుని గెలిచిన ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, తెల్లం వెంకట్రావు, దానం నాగేందర్ లు కాంగ్రెస్ లో చేరారు. వీరిపై అనర్హత వేటు వేయాలని - మిగతా3లో



## అదానీని ఎందుకు అరెస్ట్ చేయడం లేదు?

- అదానీ జైల్లో ఉండాలన్న రాహుల్ గాంధీ
- కేంద్రంలోని కొందరు పెద్దలు అదానీని కాపాడుతున్నారని విమర్శ
- లంచాల ఆరోపణలను అదానీ ఒప్పుకోరని వ్యాఖ్య
- పార్లమెంట్ ఉభయ సభలను కూడా అదానీ అంశం కుదిపేస్తోంది.

# దేశంలో కాంగ్రెస్ పార్టీకి భవిష్యత్తు

హైడ్రా, మూసీ విషయంలో పూర్తిగా ఆలోచించాకే ముందుకు పోతున్నామన్నారు. మూసీ ప్రాజెక్టు విషయంలో హైకోర్టు ఇచ్చిన తీర్పును తాము స్వాగతిస్తున్నామన్నారు. ధరణి పోర్టల్‌ను అడ్డుపెట్టుకొని బీఆర్ఎస్ నేతలు వేలాది ఎకరాలు కాజేశారన్నారు. బీఆర్ఎస్ నేతలు కాజేసిన భూముల వివరాలను బయటకు తీస్తామన్నారు.

జిల్లా కలెక్టర్ ను అగౌరపరిచేలా మాట్లాడడం కేటీఆర్ కు తెలిసిన సంస్కృతి అని.. ఆయన చెప్పినట్లు వినకపోతే ఏ మాట పడితే ఆ మాట అనేస్తారా అంటూ తెలంగాణ ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఆగ్రహం వ్యక్తం చేశారు. వివిధ అంశాలపై మీడియాతో చిట్ చాట్ నిర్వహించిన భట్టి విక్రమార్క.. దేశంలో కాంగ్రెస్ పార్టీ మంచి ఫలితాల్ని సాధిస్తుందని, బీజేపీ పనైపోతుందని వ్యాఖ్యానించారు. ఇటీవల జార్ఖండ్, మహారాష్ట్ర ఎన్నికల ఫలితాల్లో మహారాష్ట్రలో కాంగ్రెస్ ఓటమిని ముందుపెట్టి చూపిస్తున్నారని.. మరి జార్ఖండ్ లో అద్భుత ఫలితాల్ని ఎందుకు చూడలేకపోతున్నారని ప్రశ్నించారు. ప్రస్తుతం దేశంలో కాంగ్రెస్ మంచి ఫలితాల్నే సాధిస్తుందని చెప్పిన భట్టి విక్రమార్క.. కర్ణాటకలో, కేరళ లో గెలిచింది కాంగ్రెస్ పార్టీనే అంటూ గుర్తు చేశారు. ఒక్క మహారాష్ట్రను మాత్రమే పరిగణలోకి తీసుకోవడమేంటని, వెస్ట్ బెంగాల్ లో, మధ్య ప్రదేశ్ లో గెలిచింది కాంగ్రెస్ కూటమి పార్టీలే అంటూ గుర్తు చేశారు. అన్ని చోట్ల ఒకే పార్టీ ఉండాలనే ఆలోచన ప్రజాస్వామ్యంలో మంచిది కాదని, అలాంటి ఆలోచనలు కాంగ్రెస్ పార్టీ చేయదని తెలిపారు. ప్రస్తుత పరిస్థితులు చూస్తుంటే దేశంలో బీజేపీ పతన మొదలైనట్లు కనిపిస్తుందని, కాంగ్రెస్ క్రమంగా



పుంజుకుంటుదని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అనేక విషయాలపై లోతైన కసరత్తులు చేస్తుందన్న ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క.. స్థానిక సంస్థల ఎన్నికలపై కీలక విషయాల్ని వెల్లడించారు. రిజర్వేషన్ల ప్రాతిపదికన స్థానిక ఎన్నికలు నిర్వహించాలనే విషయమై.. త్వరలోనే పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమావేశమవుతారని వెల్లడించారు. కాంగ్రెస్ పార్టీ మాట ఇచ్చినట్లుగా రాష్ట్రంలో అన్ని వర్గాల్లోని లబ్దిదారులకు ప్రభుత్వ పథకాలు అందిస్తామని వెల్లడించిన భట్టి విక్రమార్క.. ఇందిరమ్మ ఇళ్లను త్వరలోనే పంపిణీ చేస్తామంటూ ప్రకటించారు. రైతు భరోసా పథకాన్ని అమలు చేసేందుకు ప్రభుత్వం కసరత్తు చేస్తుందని తెలిపిన ఉప ముఖ్యమంత్రి.. రైతు భరోసా విధివిధానాలపై త్వరలోనే స్పష్టతనిస్తామని తెలిపారు. బీఆర్ఎస్ పార్టీ తొమ్మిదేళ్ల పాలనలో నూతన రేషన్ కార్డులను అందించలేదని కానీ ఇప్పుడు తమపై విమర్శలు చేస్తుండడం విడ్డూరంగా ఉందని వ్యాఖ్యానించారు. ఎన్నికల్లో ప్రజలకు రుణమాఫీ చేస్తామని హామి ఇచ్చి గెలిచిన బీఆర్ఎస్ ప్రజల్ని మోసం చేసిందని అన్నారు. కానీ కాంగ్రెస్ పార్టీ హామి ఇచ్చినట్లుగా 15 రోజుల్లోనే రూ.18 వేల కోట్లు రుణమాఫీ చేసి చూపించిందని.. అర్హులైన అందరికీ కచ్చితంగా మాఫీ అందిస్తామని తెలిపారు. దేశంలోని ప్రజల్ని మతాల పేరిట భారతీయ జనతా పార్టీ విడదీస్తుందన్న భట్టి విక్రమార్క.. రాహుల్ గాంధీ మాత్రం ప్రజల్ని కలపాలనే సంకల్పంతో ఉన్నారని తెలిపారు. దేశ ప్రజలకు ఎవరి నిష్పత్తి ప్రకారం వారికి ప్రయోజనాలు చేకూర్చేందుకు కులగణన తీసుకువచ్చారని వెల్లడించారు. తెలంగాణాలో ఎవరి కులం ఎంత మేర ఉందనేది.. ప్రస్తుత సర్వే తర్వాత తెలుస్తుందన్న భట్టి విక్రమార్క, అవసరమైతే ఈ విషయమై డిబెట్ పెడదామని అన్నారు. ప్రభుత్వ అధికారులంతా తాము ఏది చెబితే అది వినాలని కేటీఆర్ భావిస్తున్నారని భట్టి విక్రమార్క విమర్శించారు. అందుకే.. జిల్లా కలెక్టర్ ని పట్టుకుని సన్నాసి అంటూ తిట్టారని, ఆయనకు మర్యాద తెలియదని ఆగ్రహం వ్యక్తం చేశారు. జిల్లా అధికారులు బీఆర్ఎస్ పార్టీ చెప్పినట్లు వినరని, వాళ్లు చట్టం, నిబంధనల ప్రకారం వెళతారని తెలిపారు. కొద్ది రోజులుగా కేటీఆర్ ఏది పడితే అది మాట్లాడుతున్నారని, ఆయనలా ప్రజా ప్రభుత్వంలో నిర్బంధ ఆంక్షలు లేవని తెలిపారు. తాము నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటున్నామని అన్నారు. గౌతమ్ అదానీ వ్యవహారంపై విచారణ జరగాలి కేంద్రాన్ని డిమాండ్ చేశారు. గురుకులాల నిర్వహణపై ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందన్న ఉప ముఖ్యమంత్రి.. తమను రాజకీయంగా విమర్శించేందుకు గురుకులాల్ని అడ్డం పెట్టుకోవద్దని హితవు పలికారు.

# మళ్లీ ఆపరేషన్ ఆకర్ష్

-మొదటిపేజీ తరువాయి

కోరుతూ బీఆర్ఎస్ స్పీకర్ కు ఫిర్యాదు చేశారు. తెలంగాణఅసెంబ్లీ స్పీకర్ ఎలాంటి నిర్ణయం తీసుకోకపోవడంతో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కౌశిక్ రెడ్డి, వివేకానంద రెడ్డి హైకోర్టును ఆశ్రయించారు. పార్టీ ఫిరాయింపుపై సుప్రింకోర్టు మార్గదర్శకాలను స్పీకర్ అమలు చేయడం లేదని ఆ పిటిషన్ లో పిటీషనర్లు పేర్కొన్నారు. దీనిపై విచారణ జరిపిన సింగిల్ బెంచ్ నాలుగు వారాల్లో చర్యలు తీసుకోవాలని అసెంబ్లీ కార్యదర్శిని ఆదేశించింది. దీంతో అసెంబ్లీ కార్యదర్శి హైకోర్టుడివిజన్ బెంచ్ ను ఆశ్రయించడం జరిగింది. అయితే దీనిపై విచారణ జరిపిన డివిజన్ బెంచ్ ఇరువర్గాల వాదన విన్న తర్వాత తన తీర్పును ప్రకటించింది. రీజనబుల్ టైంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యేల ఫిరాయింపు పై స్పీకర్ నిర్ణయం తీసుకోవాలని తన తీర్పులో పేర్కొంది. అంటే స్పీకర్ నిర్ణయం తీసుకునేందుకు స్పష్టంగా ఎలాంటి గడువు విధించకపోవడం తో ఇక ఇప్పుడు ఫిరాయింపు ఎమ్మెల్యేల అంశంపై తుది నిర్ణయం స్పీకర్ ఎప్పుడు తీసుకుంటారన్న స్పష్టత లేదు. ఇప్పటి వరకు హైకోర్టు నిర్ణయం పైవేచి చూసిన కాంగ్రెస్ పార్టీ ఇక ఇప్పుడు ఆపరేషన్ ఆకర్షక్ కు తెర లేపుతుందన్న వాదనలు వినవస్తున్నాయి. తన ఢిల్లీ పర్యటన లోక్‌సభ స్పీకర్ ఓం ప్రకాశ్ బిర్లా కుటుంబ సభ్యుల వివాహ వేడుకలకు హాజరయ్యేందుకే అని సీఎం రేవంత్ రెడ్డి చెప్పిన విషయం తెలిసిందే. అయితే ఈ క్రమంలోనే కాంగ్రెస్ హై కమాండ్ తోను ముఖ్యమైన విషయాలు చర్చించే అవకాశం ఉందని గాంధీ భవన్ వర్గాలు చెబుతున్నాయి. అందులో మంత్రి వర్గ విస్తరణ ఒకటి కాగా, మరో అంశం ఆపరేషన్ ఆకర్ష్. దీనికి కాంగ్రెస్ హై కమాండ్ గ్రీన్ సిగ్నల్ ఇస్తే వెంటనె బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను పార్టీలో చేర్చుకునే దిశగా చర్యలు ఉంటాయని కాంగ్రెస్ సీనియర్లు అభిప్రాయపడుతున్నారు. గతంలోనే పలువురు మంత్రులు 20-25 మంది గులాబీ ఎమ్మెల్యేలు తమతో టచ్ లో ఉన్నారని, వాళ్లు వస్తే ఇక బీఆర్ఎస్ లో మిగిలేది కేసీఆర్, కేటీఆర్, హరీశ్ రావు సహా మరో ఇద్దరు, ముగ్గురు ఎమ్మెల్యేలు మాత్రమే అని చెప్పిన విషయం తెలిసిందే. పార్టీ ఫిరాయింపులపై హైకోర్టు తీర్పు ఇచ్చిన తర్వాత రేవంత్ రెడ్డి ఢిల్లీ వెళ్లారు. అక్కడ కాంగ్రెస్ హైకమాండ్ తో ఈ తాజా పరిణామాలన్నీ చర్చించే అవకాశం ఉందని గాంధీ భవన్ వర్గాలు చెబుతున్నాయి. బీఆర్ఎస్ దూకుడు తగ్గించేందుకు శీతాకాల అసెంబ్లీ సమావేశాల ముందే కొద్ది మందిని పార్టీలో చేర్చుకోవాలా లేక జీహెచ్ఎంసీ ఎన్నికల ముందా అన్న చర్చ జరుగుతున్నట్లు కాంగ్రెస్ సీనియర్ నేతలు చెబుతున్నారు. జీహెచ్ఎంసీ ఎన్నికల ముందు గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని ఎమ్మెల్యేలు టార్గెట్ గా ఆపరేషన్ ఆకర్ష్ జరుగుతుందని చెబుతున్నారు. శాసన సభ ఎన్నికల్లో తెలంగాణ రూరల్ లో కాంగ్రెస్ కు ఎక్కువ సంఖ్యలో ఎమ్మెల్యేలు ఉన్నారు. కాని గ్రేటర్ పరిధిలో కాంగ్రెస్ చతికిల పడింది. కంటోన్మెంట్ కు జరిగిన ఉపఎన్నికల్లో మాత్రమే కాంగ్రెస్ ఒక్క స్థానంలో గెలిచింది. దీంతో గ్రేటర్ పరిధిలో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలపై సీఎం రేవంత్ రెడ్డి నజర్ పెట్టారు. అయితే గ్రేటర్ ఎన్నికలు మరింత ఆలస్యం అయ్యే అవకాసం ఉండటంతో శీతాకాల సమావేశాల ముందే ఈ ప్రక్రియ ఉండవచ్చన్న వార్తలు వస్తున్నాయి. తెలంగాణలో కాంగ్రెస్ సర్కార్ ఏర్పాటయి దాదాపు ఏడాది కావోస్తోంది. అసెంబ్లీలో ఎమ్మెల్యేల సంఖ్యను బట్టి ముఖ్యమంత్రితో కలిపి 18 మందితో మంత్రి మండలి ఏర్పడాల్సి ఉంది. అయితే సీఎం రేవంత్ రెడ్డి సహా 12 మంది మాత్రమే మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేశారు. ఏడాది నుండి 12 మందితోనే రేవంత్ సర్కార్ పాలన సాగిస్తోంది. మరో ఆరుగురు మంత్రులుగా ఎంపిక కావాల్సి ఉంది. అయితే ఆపరేషన్ ఆకర్ష్ లో భాగంగా ఆరు మంత్రి పదవులు ఉద్దేశపూర్వకంగానే అలా అట్టిపెట్టినట్లు కాంగ్రెస్ వర్గాలు చెబుతున్నాయి. ఇప్పటికే పార్టీలో చేరిన ఒకరిద్దరు సీనియర్ బీఆర్ఎస్ ఎమ్మెల్యేలకు మంత్రి పదవులు ఇస్తామని సీఎం రేవంత్ రెడ్డి వాగ్దానం చేసినట్లు ఆ ఎమ్మెల్యేలు తమ సన్నిహితుల వద్ద చెప్పుకుంటున్నారు. మరికొందరు పార్టీలోకి రావాలంటే మంత్రి పదవుల తాయిలం చూపించాల్సిన అవసరం ఉంది. అందుకోసమే పూర్తిస్థాయి మంత్రివర్గ విస్తరణ చేయకుండా ఆగారని అటు కాంగ్రెస్ వర్గాలు చెబుతున్నాయి. రానున్న జీహెచ్ఎంసీ ఎన్నికల్లో కాంగ్రెస్ సత్తా చూపాలంటే జీహెచ్ఎంసీ పరిధిలో మరి కొందరు సీనియర్ బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, మాజీ మంత్రులను పార్టీలో చేర్చుకునే వ్యూహంతో రేవంత్ రెడ్డి ఉన్నట్లు సమాచారం. అవసరం అయితే వారికి మంత్రి పదవులు కట్టబెట్టి జీహెచ్ఎంసీ పీఠం కైవసం చేసుకోవాలన్న పట్టుదలతో ఉన్నట్లు కాంగ్రెస్ సీనియర్లు చెబుతున్నారు. అదే నిజమయితే త్వరలోనే గ్రేటర్ పరిధిలోని మాజీ మంత్రులు తిరిగి మంత్రి పదవులు దక్కించుకోవడం ఖాయం. ఏది ఏమైనా అటు జీహెచ్ఎంసీ ఎన్నికలు కావచ్చు. మరో వైపు పార్టీ ఫిరాయింపులపై హైకోర్టు తీర్పు కావచ్చు ఆపరేన్ ఆకర్ష్ కు గేట్లు తీసిందనే చెప్పాలి. మరో వైపు బీఆర్ఎస్ దూకుడు తగ్గించేందుకు కూడా ఈ అస్త్రాన్ని రేవంత్ రెడ్డి ఉపయోగించే అవకాశం ఉంది. అదే అయితే రానున్న రోజుల్లో తమ ఎమ్మెల్యేలను బీఆర్ ఎస్ చీఫ్ కేసీఆర్ ఎలా నిలువరిస్తారో వేచి చూడాలి.

# సస్పెన్షన్స్..! సరెండర్స్...!!

-మొదటిపేజీ తరువాయి

భిన్నంగా ప్రస్తుత జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష గ్రామీణ పట్టణ ప్రాంతాలలో క్షేత్రస్థాయిలో పర్యటనలు చేస్తూ, ప్రజల సమస్యలు తెలుసుకుంటూ, ఈశాఖ ఆశాఖ అనే తేడా లేకుండా అన్ని శాఖల పైన ప్రత్యేక దృష్టి సారించి ఆయా శాఖలలో ఉద్యోగుల పని తీరును పరిశీలిస్తున్నారు. తమ తమ విధులను సక్రమంగా నిర్వర్తించని అధికారులను హెచ్చరిస్తున్నారు, మార్పురాని ఉద్యోగులను సస్పెండ్, చేస్తున్నారు. ఇద్దరు జిల్లాస్థాయి ఉన్నత అధికారులు డిస్టిక్ ఆడిట్ ఆఫీసర్, సురేష్ కుమార్, భూగర్భ జల శాఖ అధికారి రవిశంకర్ లను ఆయా శాఖల హెడ్ ఆఫీస్ కి రిపోర్ట్ చేశారు. అలాగే ఇద్దరు రెవెన్యూ శాఖకు చెందిన అధికారులు ఆర్డీవో హనుమాన్ నాయక్, నయాబ్ తహసిల్దార్ అమృత కుమార్, లను గవర్నమెంట్ కు సరెండర్ చేశారు. వీరితోపాటు జిల్లాలో మున్సిపాలిటీలో పనిచేసే అధికారులను, పంచాయతీరాజ్ శాఖలో పనిచేసే అధికారులను ఆర్ అండ్ బి శాఖలో పనిచేసే అధికారులను ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేసే అధికారులను, సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.... సస్పెండ్, సరెండర్ అయినా ఉద్యోగులు చాలామంది తమ తమ ఉద్యోగ బాధ్యతలు నిర్వర్తించడంలో నిర్లక్ష్య వైఖరితో విధుల పట్ల నిరాశక్తత కనపరిచినట్లు సమాచారం. ఏది ఏమైనా పెద్దపల్లి జిల్లా ఏర్పడ్డాక 8 సంవత్సరాల కాలంలో ఎప్పుడు లేని విధంగా జిల్లాలో సస్పెన్షన్స్ సరెండర్లు కొనసాగుతున్నాయి.

### ఉన్నతాధికారుల ఉదాసీన వైఖరి కారణమా...?

జిల్లాలో దాదాపు 25 మంది వివిధ శాఖలో పనిచేసిన ఉద్యోగులు సస్పెన్షన్ సరెండర్ అయ్యారంటే ఉద్యోగం పట్ల ఎంత నిర్లక్ష్య వైఖరితో ఉన్నారో తెలుస్తుంది. కిందిస్థాయి సిబ్బందిని, చక్కదిద్దడంలో, స్వయంగా జిల్లా కలెక్టర్ రంగంలోకి దిగి సస్పెన్షన్ చేసేంతవరకు పరిస్థితి దిగజారింది అంటే, ఆయా శాఖల జిల్లాస్థాయి ఉన్నతాధికారులు ఎందుకు శాఖ పరంగా పరిస్థితులు చక్కదిద్దే దృష్టి సారించలేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. యధారాజు తథా ప్రజా అనే సామెత గుర్తుకొస్తుంది. ఇప్పటికైనా ఆయా శాఖల ఉన్నతాధికారులు దృష్టి సారించి పరిస్థితిని చక్కదిద్దాల్సిన అవసరం ఎంతైనా ఉంది. లేదు అంటే సస్పెన్షన్స్ సరెండర్లు కొనసాగే అవకాశం లేకపోలేదు.

### మారని తీరు ..

గత కొద్ది నెలలుగా జిల్లాలో కొనసాగుతున్న పరిణామాలను ఉద్యోగుల సస్పెన్షన్ చూస్తూనే ఉన్నాము... పరిస్థితులను చక్కదిద్దుకొని ముందుకు సాగాల్సిన ఉద్యోగులు ఉద్యోగం పట్ల బాధ్యత లేదు, నిర్లక్ష్యం వీడడం లేదు, ఇందుకు నిదర్శనం జిల్లాలోని ముత్తారం మండలంలో ఒకేసారి ఆరుగురు పంచాయతీరాజ్ ఉద్యోగులను సస్పెన్షన్ చేసి జిల్లా కలెక్టర్ సంచలనం సృష్టించారు.

ఇప్పటికైనా నిర్లక్ష్య వైఖరితో ఉన్న ప్రభుత్వ ఉద్యోగులు మేలుకొని విధుల పట్ల నిబద్ధతతో పనిచేస్తే బాగుంటుంది.

### .ఆందోళనలో ఉద్యోగులు

ఉద్యోగ సంఘ నాయకులు ఉద్యోగులు మాత్రం జిల్లాలో కొనసాగుతున్న సస్పెన్షన్స్ సరెండర్లకు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కొంతమంది బాధ్యతారహితమైన, ఉద్యోగుల సస్పెన్షన్ వల్ల సమర్థులైన ఉద్యోగుల మానసికస్థైర్యం దెబ్బతింటుందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇట్టి విషయం ఉద్యోగ సంఘాల నాయకులు ఇప్పటికే జిల్లా కలెక్టర్ ని కలిసి పరిస్థితి వివరించినట్లు తెలుస్తుంది.

### ప్రజల నుండి మద్దతు....

విధుల పట్ల నిర్లక్ష్యం వహించిన అధికారులను సస్పెండ్ చేయడంతో కలెక్టర్ కు ప్రజల నుండి మద్దతు లభిస్తుంది. చిన్న జిల్లాలు ఏర్పాటు ప్రజలకు పరిపాలన అందుబాటులో ఉంటుందనే ఉద్దేశం, కొంతమంది అసమర్థ అధికారుల పనితీరుతో ప్రజలకు అందుబాటులో ఉండకపోవడం, తమ తమ అవసరాలకు కార్యాలయాలకు వచ్చినప్పుడు అధికారులు అందుబాటులో లేకపోవడం, ఉన్న సరైన విధంగా స్పందించకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందుల పాలవుతున్నారనే ఆరోపణలు ఉన్నాయి. జిల్లా కలెక్టర్ పరిపాలనలో తీసుకుంటున్న నిర్ణయాలు, చేస్తున్న ప్రక్షాళనకు ప్రజల నుండి పూర్తి మద్దతు లభిస్తుంది. జిల్లా ఏర్పడ్డాక ఏ కలెక్టర్ చేయలేని పనిని ప్రస్తుత కలెక్టర్ చేస్తున్నారని హర్షం వ్యక్తం చేస్తున్నారు.

ఏది ఏమైనప్పటికీ ఇప్పటికైనా జిల్లాలో పనిచేస్తున్న ఉద్యోగులు జిల్లా కలెక్టర్ , పరిపాలనకు అనుగుణంగా, ప్రజల సౌకర్యార్థం తీసుకుంటున్న నిర్ణయాలకు అనుగుణంగా పనిచేయాలని కోరుకుందాం.

## ఈ నెల 30 నుంచి రాష్ట్రవ్యాప్తంగా బీఆర్ఎస్ గురుకుల బాట: కేటీఆర్




రాష్ట్రంలోని గురుకుల విద్యాలయాలు, పాఠశాలల్లో నెలకొన్న దుస్థితిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. గురుకుల, పాఠశాల విద్యను రేవంత్ రెడ్డి సర్కార్ సంక్షోభంలోకి నెట్టిందని మండిపడ్డారు. నవంబర్ 30 నుంచి డిసెంబర్ 7 వరకు రాష్ట్రవ్యాప్తంగా బీఆర్ఎస్ గురుకుల బాట కార్యక్రమం నిర్వహించనున్నట్లు ప్రకటించారు. గురుకుల బాట కార్యక్రమంలో భాగంగా గురుకులాలు, కేజీబీవీలు, మోడల్ స్కూల్స్, ప్రభుత్వ రెసిడెన్షియల్ పాఠశాలలు, కాలేజీలను బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలు, పార్టీ సీనియర్ నాయకులు, మహిళా నేతలు పరిశీలించనున్నారని తెలిపారు. గురుకుల, పాఠశాల విద్యను రేవంత్ రెడ్డి సర్కార్ సంక్షోభంలోకి నెట్టిందని కేటీఆర్ విమర్శించారు. 11 నెలల్లో 52 మంది విద్యార్థుల మరణించారని.. ఇందులో 38 ఫుడ్ పాయిజన్ సంఘటనలు ఉన్నాయని తెలిపారు. పాలన గాలికొదిలేసి నేరపూరిత నిర్లక్ష్యంతో ముఖ్యమంత్రివిద్యార్థులను పొట్టన బెట్టుకుంటున్నారని మండిపడ్డారు. రాష్ట్రానికి విద్యాశాఖ మంత్రి లేడని.. ముఖ్యమంత్రికి ఢిల్లీకి తిరిగేందుకే సమయం సరిపోతలేదని విమర్శించారు. విద్యార్థులు చనిపోతున్నా ఒక్క సమీక్ష కూడా నిర్వహించని ప్రభుత్వానికి ఉసురు తప్పదని అన్నారు. గురుకులాలు, కేజీబీవీ, మోడల్ స్కూళ్ల పరిస్థితులను అధ్యయనం చేసేందుకు బీఆర్ఎస్ తరఫున అధ్యయన కమిటీ వేస్తున్నట్లు కేటీఆర్ తెలిపారు. ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ ఆధ్వర్యంలో ఐదుగురు సభ్యులతో గురుకుల అధ్యయన కమిటీ వేశామని చెప్పారు. నవంబర్ 30 నుంచి డిసెంబర్ 7 వరకు రాష్ట్రవ్యాప్తంగా గురుకుల బాట కార్యక్రమం నిర్వహిస్తామని ప్రకటించారు. ఈ అధ్యయన కమిటీ బీఆర్ఎస్ పార్టీకి నివేదిక సమర్పిస్తుందని తెలిపారు. ఈ నివేదిక అంశాలను శాసనసభలో లేవనెత్తుతామని స్పష్టం చేశారు.

## సరిహద్దులు గుర్తించే వరకు ఎలాంటి నిర్మాణాలు చేయకండి

**హైదరాబాద్ :** మాదాపూర్ ఈదులకుంట చెరువుని హైడ్రా కమిషనర్ రంగనాథ్ పరిశీలించారు. ఖానామెట్ విలేజ్ లో 6.5 గుంటల విస్తీర్ణంలో విస్తరించి ఉన్న ఈదులకుంట చెరువు శిఖాన్ని పూడ్చివేసి కొంతమంది బిల్డర్లు నిర్మాణాలు చేపడుతున్నట్లు గుర్తించారు. చెరువులోకి వర్షం నీటిని మోసుకువచ్చే నాలాను దారి మళ్లించి బిల్డర్లు కబ్జా చేసినట్లు తెలుసుకున్నారు.

### అక్రమ అనుమతులతో..

పక్కన ఉన్న పట్ట భూమి సర్వే నెంబర్ తో డాక్యుమెంట్ సృష్టించి చెరువులో అనుమతులు తీసుకున్నారని.. అక్రమ అనుమతులతో బిల్డర్లు చెరువులో నిర్మాణాలు చేపట్టారని హైడ్రా కమిషనర్ గుర్తించారు. కూకట్పల్లి శేరిలింగంపల్లి రెవెన్యూ సరిహద్దుల్లో ఉన్న ఈదుల కుంటను సర్వే చేసి సరిహద్దులు గుర్తించే వరకు ఎలాంటి నిర్మాణాలు చేపట్టకుండా చూడాలని అధికారులకు రంగనాథ్ ఆదేశాలు జారీ చేశారు. తెలంగాణలో ఆక్రమణలు చేసిన అక్రమార్కుల పాలిట హైడ్రా ఉక్కుపాదం మోపుతున్న సంగతి తెలిసిందే. ఎఫ్టీఎల్, బఫర్ జోన్ పరిధిలో ఉన్న అక్రమ నిర్మాణాలను హైడ్రా కూల్చి వేస్తోంది. భారీ యంత్రాలతో అక్రమంగా నిర్మాణించిన కట్టడాలను హైడ్రా సిబ్బంది నేల మట్టం చేస్తున్నారు. ప్రభుత్వ ఆస్తులు, చెరువుల పరిరక్షణ కోసం జూలై 19వ తేదీన తెలంగాణ సర్కార్ హైడ్రాను ఏర్పాటు చేస్తూ జీవో 99ను తీసుకువచ్చింది. రాష్ట్ర చరిత్రలోనే మూడున్నర నెలల వ్యవధిలో దాదాపు 300కు పైగా అక్రమ నిర్మాణాలను హైడ్రా నేలమట్టం చేసింది.

## తప్పు ఒప్పుకొని వెనక్కి తగ్గితే కిరీటం ఏమీ పడిపోదు..

లగచర్లలో లడాయికి కారణమైన రేవంత్ రెడ్డి.. తన మొండి వైఖరి వల్లే నిన్న నిర్మల్‌లో ఇథనాల్ మంటలను రాజేశారని పేర్కొన్నారు. తలకు మాసిన ఆలోచనలతో రేపు రేవంత్ ఏ జిల్లాలోని.. ఏ పచ్చని పంట పొలాల్లో ఎలాంటి బాంబు పేలుస్తారోననే భయం రాష్ట్రవ్యాప్తంగా ఉన్న రైతులందరిలో వ్యక్తం అవుతుందని కేటీఆర్ అన్నారు.
ప్రజల అభీష్టం మేరకు నడుచుకోవడం.. వారి మనోభావాలను గౌరవించడం అనేది పాలకుడి ప్రాథమిక విధి అని కేటీఆర్ గుర్తుచేశారు. ఈ విషయాన్ని గుర్తెరిగి వెంటనే నిర్మల్ తరహాలోనే.. సొంత నియోజకవర్గంలో లగచర్ల సమరానికి ఫుల్ స్టాప్ పెట్టాలని సూచించారు. తప్పు ఒప్పుకుని వెనక్కి తగ్గినంత మాత్రాన సీఎం రేవంత్ రెడ్డి కిరీటం ఏమీ పడిపోదని విమర్శించారు. లేకపోతే జరిగే పరిణామాలకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంతే పూర్తి బాధ్యత వహించాల్సి ఉంటుందని స్పష్టం చేశారు.

## సీఎం సాబ్ సమాధానం చెప్పండి..



-మొదటిపేజీ తరువాయి

సందర్భంగా ప్రధానిని రిక్వెస్ట్ చేశామన్నారు కిషన్ రెడ్డి. ఇవాళ మోడీ టైమ్ ఇచ్చారని.. రాష్ట్రంలో అభివృద్ధి పనులు ఎలా జరుగుతున్నాయని ఆయన అడిగి తెలుసుకున్నారని తెలిపారు.

### ప్రశ్నిస్తే వ్యక్తిగత విమర్శలా?

తెలంగాణలో ప్రాజెక్టుల అమలు కోసం సమర్థవంతంగా, ప్రొయాక్టివ్‌గా పనిచేయాలని ప్రధాని మోడీ సూచించారని కిషన్ రెడ్డి చెప్పారు. ప్రజాసమస్యల మీద ఎప్పుడూ దృష్టి పెట్టాలని.. ప్రభుత్వంతో మాట్లాడి ఆ సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఆయన సూచించారని పేర్కొన్నారు. ఇదే సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి పలు ప్రశ్నలు వేశారు కిషన్ రెడ్డి. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు ఏమయ్యాయని క్వశ్చన్ చేశారు. సీఎం సంబంధం లేని విషయాలు మాట్లాడుతున్నారని విమర్శించారు. అభివృద్ధి గురించి ప్రశ్నిస్తే వ్యక్తిగత విమర్శలకు దిగుతున్నారని సీరియస్ అయ్యారు. కేసీఆర్ ప్రవేశపెట్టిన సంప్రదాయాన్ని ఈ ముఖ్యమంత్రి కూడా కొనసాగిస్తున్నారని దుయ్యబట్టారు.

### హామీలు మరిచారు

రేవంత్ సర్కారు ఏడాది కాలం పూర్తి చేసుకుందని.. ఇకనైనా నిర్మాణాత్మకంగా వ్యవహరించాలని కిషన్ రెడ్డి సూచించారు. పాలన మీద దృష్టి పెట్టాలని తెలిపారు. రాజకీయ ఆరోపణలు, ప్రత్యారోపణల వల్ల తెలంగాణ నష్టపోతోందని పేర్కొన్నారు. గతంలోని బీఆర్ఎస్, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వాల వల్ల రాష్ట్రంలో రాజకీయ వ్యవస్థ భ్రష్టుపట్టిందని ఫైర్ అయ్యారు కిషన్ రెడ్డి. హామీల అమలులో రేవంత్ సర్కారు పూర్తిగా విఫలమైందన్నారు. తూతూమంత్రంగా అమలు చేసినట్లు నటిస్తున్నారని విమర్శించారు. ఇంతవరకు ఒక్క ఉద్యోగ నోటిఫికేషన్ కూడా రాలేదని.. ఎందుకు ఇవ్వలేదని క్వశ్చన్ చేశారు. రైతులు, రైతుకూలీలు, కౌలు రైతులు, మహిళలకు ఇచ్చిన హామీలు ఏమయ్యాయని నిలదీశారు కిషన్ రెడ్డి. ఈ ప్రశ్నలకు రేవంత్ సమాధానం చెప్పి తీరాలన్నారు.

## సంపాదకీయం

# ఉరుగ్వే సందేశం

లాటిన్ అమెరికాలోని ఉరుగ్వే అధ్యక్ష, పార్లమెంటు ఎన్నికల్లో అక్కడి వామపక్ష కూటమి 'విశాల వేదిక' (బ్రాడ్ ఫ్రంట్) మరోసారి విజయం సాధించింది. గతంలో 2005 నుంచి 2020 వరకు అధికారంలో ఉన్న ఈ కూటమి ఐదు సంవత్సరాల క్రితం మితవాద శక్తుల చేతిలో ఓటమి పాలైంది. ఈ సారి తిరిగి అధికారానికి వచ్చింది. అక్టోబరు 27న జరిగిన ఎన్నికల్లో నిబంధనల ప్రకారం 50 శాతం పైగా ఓట్లు ఏ అభ్యర్థికీ రాకపోవటంతో తొలి రెండు స్థానాల్లో ఉన్న వారి మధ్య నవంబరు 24న తుది ఎన్నిక జరిగింది. విశాల వేదిక కూటమి అభ్యర్థి, గతంలో చరిత్ర అధ్యాపకుడిగా, మేయర్‌గా పనిచేసిన యమండు ఆర్సి (57) 52.08 శాతం ఓట్లతో గెలిచారు. తొలి రౌండులో 46.12 శాతం తెచ్చుకున్నారు. పార్లమెంటు ఉభయ సభల్లో దిగువ సభ ఛాంబర్‌లో 99 డిప్యూటీల స్థానాలకుగాను ఆర్సి నాయకత్వంలోని కూటమికి 48, ఎగువ సభ సెనెట్‌లోని 30 సీట్లకు గాను 16 వచ్చాయి. తొలి రౌండులో ప్రత్యర్థులుగా ఉన్న రెండు మితవాద పార్టీల అభ్యర్థులు ఇద్దరికీ కలిపినా 45.09 శాతమే రావటంతో తుది పోరులో వామపక్ష అభ్యర్థి విజయం ఖాయంగా కనిపించినప్పటికీ పోటీ తీవ్రంగా మారింది. మీడియా, ఇతర శక్తులు వామపక్ష వ్యతిరేకతను ఎంతగా రెచ్చగొట్టినప్పటికీ విశాల వేదిక విజయాన్ని అడ్డుకోలేకపోయాయి. నూతన ప్రభుత్వం 2025 మార్చి ఒకటవ తేదీన కొలువు తీరనుంది. ఉరుగ్వే నిబంధనల ప్రకారం పార్లమెంటు ఎన్నికలు దామాషా ప్రాతినిధ్య పద్ధతిలో జరుగుతాయి. పార్లమెంటు ఎన్నికల్లో విశాల వేదిక కూటమికి 43.94 శాతం ఓట్లు వచ్చాయి. రద్దయిన సభలో ఉన్న సీట్లతో పోల్చితే దిగువ సభలో 42 నుంచి 48కి, ఎగువ సభలో 13 నుంచి 16కు పెరిగాయి. అధ్యక్ష పదవికి వేసిన ఓటునే ఉపాధ్యక్ష పదవి అభ్యర్థికి కూడా వర్తింపచేస్తారు. ఆ విధంగా కరోలినా కోసె ఎన్నికయ్యారు. పార్లమెంటు దిగువ సభలో ఫ్రంట్‌కు వచ్చిన 48 సీట్లలో కమ్యూనిస్టు పార్టీకి ఐదు, సెనెట్‌లోని 16 సీట్లలో రెండు వచ్చాయి. చిన్న దేశమైనప్పటికీ ఉరుగ్వే ప్రపంచానికి పెద్ద సందేశమిచ్చిందనే చెప్పవచ్చు. ఈ ఏడాది ప్రపంచంలో జరిగిన అనేక ఎన్నికలలో అధికారంలో ఉన్న పార్టీలు ఎక్కువ చోట్ల ఓడిపోయాయి. మితవాద ఫాసిస్టు శక్తులు ముందుకు వచ్చాయి. అయితే ఇక్కడ మితవాదులను ఓడించి జనం వామపక్షానికి పట్టం కట్టారు. గత పాతిక సంవత్సరాలలో ఏ రాజకీయ పక్షం కూడా పది లక్షల ఓట్ల మార్కును దాటలేదు. తొలిసారిగా వామపక్షం ఆ ఘనతను సాధించింది. ఈ కూటమి ఇప్పటికి ఆరుసార్లు ఎన్నికల్లో పోటీ చేసింది. నాలుగు సార్లు అధికారానికి వచ్చింది. గతంలో గెలవని ప్రాంతాలు, నియోజక వర్గాలలో ఈసారి తన పలుకుబడిని పెంచుకుంది. పందొమ్మిది ప్రాంతాలలో (మన జిల్లాల వంటివి) పన్నెండు చోట్ల ప్రథమ స్థానంలో ఉంది. అన్ని చోట్లా దిగువ సభలో ప్రాతినిధ్యం పొందింది. ఈ ఎన్నికల సందర్భంగానే రెండు రాజ్యాంగబద్ధమైన ప్రజాభిప్రాయ సేకరణకు కూడా ఓటింగ్ జరిగింది. లాటిన్ అమెరికాలో అధికారానికి వచ్చిన చోట్ల అధ్యక్ష పదవులు పొందినప్పటికీ పార్లమెంటులో మెజారిటీ లేని కారణంగా అనేక ఆటంకాలను ఎదుర్కొంటున్నాయి. అయితే ఉరుగ్వేలో ఎగువ సభలో మెజారిటీ ఉంది. దిగువ సభలో 99కి గాను 48 ఉన్నాయి. మొత్తం లాటిన్ అమెరికా వామపక్షాలు ఎదుర్కొంటున్న సమస్యలనే ఉరుగ్వేలోని విశాల వేదిక కూడా ఎదుర్కొంటున్నది. గతంలో మూడు సార్లు అధికారానికి వచ్చినప్పటికీ అమల్లో ఉన్న పెట్టుబడిదారీ వ్యవస్థ పునాదులను కొనసాగిస్తూనే కార్మికులు, ఇతర తరగతులకు కొన్ని ఉపశమన, సంక్షేమ చర్యలను అమలు జరిపింది. దాంతో సహజంగానే అసంతృప్తి తలెత్తి గత ఎన్నికల్లో మితవాదులను గెలిపించారు. గత పాలకుల వైఫల్యం తిరిగి వామపక్షాలకు అవకాశమిచ్చింది. అధ్యక్షుడిగా ఎన్నికైన ఆర్సి ఒక పెద్ద జిల్లా గవర్నర్‌గా పనిచేశాడు. రెండవ దఫా ఎన్నికలలో ఓట్ల లెక్కింపు ఇంకా మిగిలి ఉండగానే 49.8 శాతం ఓట్లు పొందిన ఆర్సి విజయం ఖాయంగా తేలటంతో ప్రత్యర్థి అల్వారో డెల్‌గాడో తన ఓటమిని అంగీకరిస్తూ ప్రకటన చేశాడు. దేశంలో వామపక్ష శక్తులు విజయోత్సవాలను ప్రారంభించాయి. విశాల వేదికలో కమ్యూనిస్టు, సోషలిస్టు, క్రిస్టియన్ డెమోక్రాట్లు భాగస్వాములు కాగా ప్రతిపక్ష రిపబ్లికన్ కూటమిలో నాలుగు పార్టీలు ఉన్నాయి. అవన్నీ కూడా మితవాద భావజాలానికి చెందినవే. లాటిన్ అమెరికాలో ఉన్నంతలో ఉరుగ్వే మెరుగైన స్థితిలో ఉన్నవాటిలో ఒకటి. అయితే పెట్టుబడిదారీ విధానం అనుసరిస్తున్నందున దానికి ఉండే జబ్బులకు కార్మికవర్గం గురవుతున్నది. వామపక్షాల పదిహేనేళ్ల పాలనలో మెరుగ్గా ఉన్నప్పటికీ కరోనా సమయంలో లాక్‌డౌన్‌లు, ఇతర ఆర్థిక సమస్యలను ఆసరా చేసుకొని ప్రతిపక్షం గత ఎన్నికల్లో లబ్ధి పొందింది. జవాబుదారీతనంతో కూడిన స్వేచ్ఛను ఇస్తామని, జనాన్ని తాళం వేసి ఉంచేది లేదని ఓటర్ల ముందుకు వెళ్లింది. గత ఐదు సంవత్సరాలలో ఇరుగు పొరుగు దేశాలలో తలెత్తిన సమస్యల కారణంగా విదేశీ పెట్టుబడులు ఉరుగ్వేకు వచ్చినప్పటికీ అక్కడి ప్రమాణాల ప్రకారం చూస్తే నేరాలు, మాదక ద్రవ్యాల జాఢ్యం సవాలుగా మారింది. భద్రత లేదని జనం భావించారు. నేరగాళ్లను రాత్రిపూట అరెస్టు చేసేందుకు అనుమతించాలంటూ తాజా ఎన్నికల్లో ఓడిపోయిన పార్టీల కూటమి ప్రజాభిప్రాయ సేకరణకు ప్రతిపాదించిందంటే పరిస్థితి ఎలా ఉందో ఊహించుకోవచ్చు. లాటిన్ అమెరికాలో సురక్షితమైనదిగా ఒకప్పుడు పరిగణించిన ఉరుగ్వేలో ఇప్పుడు సంఘటిత నేరగాళ్ల ముఠాలు రెచ్చిపోతున్నాయి. అందుకే ఎన్నికలకు ముందు జరిగిన సర్వేలలో 47 శాతం మంది అభద్రత ప్రధాన సమస్యగా ఉందని చెప్పగా 18 శాతం ఉపాధి, 12 శాతం ద్రవ్యోల్బణం గురించి చెప్పారు. జీవన వ్యయం, ఆర్థిక అసమానతల పెరుగుదల వంటి సమస్యలను ఉరుగ్వే ఎదుర్కొంటున్నది. మితవాద ప్రభుత్వం 2030 నుంచి ఉద్యోగ విరమణ వయస్సును 65 సంవత్సరాలకు పెంచుతామని చెప్పగా విశాల వేదిక 60 ఏళ్లుగా ప్రతిపాదించింది. పిల్లల్లో దారిద్ర్యరేటు 25 శాతం ఉంది. ఆర్థిక అసమానతలు బాగా పెరిగాయి. తమకు అధికారమిస్తే వామపక్ష నూతన మార్గంలో జనానికి సంక్షేమ విధానాలను, వ్యవసాయానికి పన్ను రాయితీలు ఇస్తామని ఆర్సి వాగ్దానం చేశాడు. గత వామపక్ష ప్రభుత్వాల పాలనలో అబార్షన్లను చట్టబద్ధం కావించారు. స్వలింగ వివాహాలను అనుమతించారు. గత పది సంవత్సరాలుగా ఆర్థిక వ్యవస్థ పురోగతిలో పెద్ద మార్పు లేకపోగా ఈడికగా సాగుతున్నది. ధనికుల గురించి గాక తమ గురించి విశాల వేదిక శ్రద్ధ చూపుతుందనే ఆశాభావాన్ని కార్మికవర్గం వ్యక్తం చేసిందనటానికి ఈ విజయం ఒక సూచిక అని చెప్పవచ్చు. దాన్ని ఏ విధంగా నిలబెట్టుకుంటారనేది కొత్త ప్రభుత్వం ముందున్న ప్రధాన సవాలు. దేశ ఆర్థిక లోటును తగ్గించేందుకు నూతన ప్రభుత్వం ఏం చేయనుందనే ప్రశ్నలను పరిశీలకులు సంధిస్తున్నారు. బలమైన ప్రభుత్వ పాత్ర ఉండాలని వామపక్ష వేదిక చెబుతున్నది. ధనికులపై పన్ను మొత్తాన్ని పెంచకుండా ఇది ఎలా సాధ్యమన్నది ప్రశ్న. అయితే ఈ అంశం గురించి ఎన్నికల ప్రచారంలో ఆర్సి స్పష్టత ఇవ్వలేదు. ఆర్థిక వృద్ధి ద్వారా అదనపు రాబడిని సాధిస్తామని చెప్పాడు. వామపక్ష ప్రభుత్వాల పట్ల అమెరికా వ్యతిరేకత వ్యక్తం చేస్తున్న పూర్వ రంగంలో ఉరుగ్వే–చైనా సంబంధాలు ఎలా ప్రభావితం అయ్యేది చూడాల్సి ఉంది. చైనాకు ఎగుమతులపై ఉరుగ్వే ఎక్కువగా ఆధారపడి ఉంది.

# జనబాంధవుడు జ్యోతిరావు పూలే




భారత జాతిపిత మోహన్ దాస్ గాంధీ కన్నా ముందే "మహాత్మునిగా"" భారత రాజ్యాంగ నిర్మాత బాబా సాహెబ్ చే, ""గురువుగా" భావింప బడి, ప్రకటింప బడి, జన నీరా జనాలు అందుకున్న జ్యోతిరావు పూలే భారత ప్రప్రథమ సామాజిక తత్వవేత్త. కుల వ్యవస్థకు వ్యతిరేకంగా, అణచి వేతకు గురవుతున్న ప్రజలకు ఆత్మస్థైర్యం అందించేందుకు, వారి హక్కుల కోసం, నిరంతరం అననుకూల పరిస్థితులలో పోరాటాలు చేసి సత్య ధర్మ శోధక మండలిని స్థాపించి, పలు సమస్యల పరిష్కారానికి కృషిచేసిన మహనీయుడు పూలే. సామాజిక తత్వవేత్తగా, ఉద్యమకారునిగా, సంస్కరణవాదిగా, సాంఘిక సేవా తత్పరునిగా, బాలికా విద్య ప్రోత్సాహకునిగా, మహిళా హక్కుల పరిరక్షకునిగా, కార్మిక పక్షపాతిగా, దీన జన బాంధవునిగా, లింగ వివక్షకు వ్యతిరేకిగా అణగదొక్కబడిన వర్గాల హృదయాలలో చిరస్థాయిగా నిలిచారు పూలే. 1827 ఏప్రిల్ 11న మహారాష్ట్ర ( బ్రిటిష్ ఇండియా)లో జన్మించిన పూలే. తండ్రి గోవిందరావు పీష్వాల కాలంలో పూల వ్యాపారం చేయడం వల్ల వారికి పూలే అని పేరు వచ్చింది. చిన్నతనంలో చదువు మానేసి, తిరిగి పుణేలో 1941లో క్రైస్తవ ముస్లిం మిత్రుల సహకారంతో , స్కాటిష్ మిషన్ లో చేరి విద్యాభ్యాసం కొనసాగించారు. పుస్తకపఠనం పై మక్కువ ఎక్కువ చూపారు. చదువుకునే సమయాన 1948లో బ్రాహ్మణ స్నేహితుని వివాహానికి హాజరైన సందర్భంగా బిసి "మాలి" కులానికి చెందిన పూలే కుల వివక్షకులోనై తీవ్ర మానసిక వ్యధ చెందారు. సదాశివ బిల్లాల్ గోవింద్ అనే బ్రాహ్మణ మిత్ర పరిచయం, సాన్నిహిత్యం, "థామస్" రచన మానవ హక్కుల ప్రభావం, ఆయనపై ఎంతగానో ప్రభావం చూపింది. కులం, వర్గం, ప్రాంతం, లింగాది, వివక్షతలకు అవిద్యే కారణమని భావించి, తన భార్య సావిత్రిని బడికి పంపా రాయన. 1848 ఆగస్టులో బాలికల పాఠశాలను 51౹ 52 లో మరో రెండు పాఠశాలలను ఆదర్శ దంపతులు స్థాపించారు. 1853లో దేశంలోనే మొదటిదిగా పూలే వితంతువుల అనాథ శిశువుల కోసం సేవా సదనం స్థాపించారు. శ్రామిక ప్రజల కోసం 1855లో 'రాత్రి బడి'ని స్థాపించారు.1864లో "బాలహత్య ప్రతిబంధక్ గృహ" గర్భస్రావ వ్యతిరేక కేంద్రాన్ని స్థాపించి, వితంతువులెట్కన గర్భిణీ స్త్రీలకు అండగా నిలిచాడు.1868లో తన ఇంటి దగ్గరున్న స్నానాల తొట్టి వద్ద స్నానం చేసేందుకు అంటరాని వారికి కూడా అనుమతి ఇచ్చాడు. బాల హత్య ప్రతిబంధక్ గృహలో జన్మించిన బ్రాహ్మణ వితంతు కుమారున్ని 1872 లో దత్తత స్వీకరించారు. తాను అనుభవించిన కుల వివక్ష ఇతరులకు అనుభవానికి రాకూడదని ఆకాంక్షించారు. సహ ధర్మ చారిణి సావిత్రి తో కలిసి 40 ఏళ్ల పాటు నిర్వహించిన సామాజిక ఉద్యమాలు, పూలే దంపతులకు పేద జనోద్ధారకులుగా సమాజంలో గుర్తింపు తెచ్చాయి. ఎక్కడ అన్యాయం, వివక్ష చోటు చేసుకుంటే, అక్కడ ఉద్యమం నడిపారు. అణగారిన వర్గాలకే కాదు, బాధితులైన అగ్రకుల వితంతు పునర్వివాహాలకు విశేష కృషి సలిపారు. బ్రాహ్మణ వితంతువులకు శిరో ముండనాలు చేయమని క్షురకులచే సమ్మెలు చేయించారు.1871 లో సత్యశోధన పక్షాన దీనబంధు పత్రిక నడిపాడు. సహపంక్తి భోజనానికి సంసిద్ధత ప్రకటించాడు. 1873 సెప్టెంబరు 24న సత్య శోధక సమాజాన్ని పూలే స్థాపించాడు. దేశంలోనే ఇది మొట్టమొదటి సంస్కరణోద్యమం. బొంబాయి నిర్మాణానికి తెలంగాణ నుండి వలస వెళ్ళి ఎదిగిన మున్నూరుకాపులే అధికం. బొంబాయిలో సత్యశోధక్ సమాజ్ శాఖ పుట్టింది సయాజీ నాగు మున్నూరుకాపు ఇంటిలోనే.పూలే సామాజిక సంస్కరణోద్య మానికి తుదిశ్వాస వరకు చేదోడువాదోడై నిలిచిన జాయా కారాడీ లింగు తెలంగాణం కన్న మున్నూరు కాపు బిడ్డ.కారాడి లింగు తండ్రి జాయా ఎల్లప్పలింగు ముంబైలో భవన నిర్మాణ కాంట్రాక్టరు. పూలే కొంతకాలం భవన నిర్మాణ కాంట్రాక్టరుగా పనిచేశారు. అప్పుడే ఆయనకు ముంబై తెలుగు ప్రజల పితామహునిగా ప్రసిద్ధులైన కాంట్రాక్టరు రామయ్య వెంకయ్య అయ్యావారితో పరిచయమైంది. వెంకయ్య పూలేను ముంబైకి ఆహ్వానించి, తోటి కాంట్రాక్టర్లతో కలిసి సత్యశోధక సమాజాన్ని విస్తరింపజేయడానికి, పాఠశాలలను ఏర్పాటుచేసి నడపడానికి ఆర్థిక, హార్దిక సహాయాలను అందించారు. సత్యశోధక సమాజానికి తెలుగువారి విరాళాలే ప్రధాన ఆర్థిక వనరుగా ఉండేవి. వెంకయ్య ఇల్లే అనాథ బాలల ఆశ్రమంగా ఉండేది. వారిని గొప్ప విద్యా వంతులుగా, సత్యశోధకులుగా చేసిన ఘనత వెంకయ్యదే. పూలే ప్రసిద్ధ గ్రంథం "గులాంగిరి" పుస్తక ప్రచురణ 1873లో వెంకయ్యనే ప్రచురించారు. 1882లో హంటర్ కమిషన్‌కు' శూద్రాతి శూద్రులకు చదువు చెప్పించాల్సిన అవసరం ఉందని నివేదికలిచ్చి, అస్పృశ్యుల కోసం బ్రిటిష్ వారిచే పాఠశాలల్ని ఏర్పాటు చేయించారు. 83 లో కల్టివేటర్ విప్ కార్డ్ ( సేద్య గాడిపై చర్నాకోల) ముప్పై మూడు వ్యాసాల పుస్తకాన్ని సార్వజనిక సత్య ధర్మ పేరున ప్రచురించారు. బ్రాహ్మణేతరులచే జరిపించిన కులాంతర వివాహాలు చెల్లవని బ్రాహ్మణులు తీర్మానాలు చేస్తే, సత్యశోధన మండలి ద్వారా కోర్టుకు వెళ్లారు. 1990లో కోర్టు పూలే వాదనను సమర్థించింది. తద్వారా పూలే అమితానందం చెందారు. ఆయన వ్రాసిన 33 ఆర్టికల్స్ గల "సార్వజనిక్ సత్యధర్మ" పుస్తకంలో కుటుంబ సృష్టి నియమాల గురించి వివరిస్తూ ప్రపంచం మొత్తాన్ని ఒక కుటుంబంగా వ్యక్తీకరించాడు. సామాజిక ప్రజాస్వామ్యం సాధించటం భారత దేశానికి ముఖ్యమనే మహత్తర సందేశాన్ని అందించిన మహాత్మ పూలే తన గురువు అని డా బి.ఆర్. అంబేడ్కర్ ప్రకటించారు. పూలేకు కేవలం కుల వ్యవస్థ వ్యతిరేకతే కాదు, సామ్రాజ్యవాద వ్యతిరేకత, కార్మికవర్గ, రైతాంగ పక్షంగా పోరాడే అవగాహన, కార్యాచరణ ఉన్నాయి. అనారోగ్యానికి గురై పడకకే పరిమితం అయిన సమయాన, తాను మృతి చెందాక, ఎవరు ఏ బాధ్యతలు స్వీకరించాలో వివరించి సామాజిక ఉద్యమాలు, విస్తరింపచేసి, ప్రగతి మార్గంలో ప్రజలను తీసుకెళ్లాలని నొక్కి చెప్పి, తన ఆదర్శాలను కొనసాగించాలని హితవు పలికి 63వ ఏట 1890 నవంబర్ 28న గురువారం రాత్రి ప్రార్థనా గీతాల మధ్య దీర్ఘ నిద్రకు మహాత్మ పూలే ఉపక్రమించారు. భారతావనిలో గొప్ప సాంఘిక సంస్కర్తగా ఆచంద్ర తారార్కం మహాత్మ పూలే మిగిలి పోనున్నారు.

# కృత్రిమ కాలు సృష్టికర్త సేథీ

తెలుగు చలన చిత్ర రంగంలో ఒక మరుపురాని అద్భుత చిత్రరాజం మయూరి. ఆ రోజుల్లో ఆ సినిమా ఒక సంచలనం. సింగీతం శ్రీనివాస రావు దర్శకత్వంలో ఉషాకిరణ్ మూవీస్ పతాకంపై రామోజీరావు నిర్మించగా, 1985లో విడుదల చేసిన చిత్రం. నర్తకియైన సుధా చంద్రన్ నిజ జీవితం ఆధారంగా సహజత్వం ఉట్టిపడేలా తీసిన చిత్రం. ప్రమాదం కారణంగా ఒక కాలు కోల్పోయిన స్థితిలో, నిరాశ నిస్పృహలకు లోను కాకుండా కృత్రిమ కాలు అమర్చుకుని, కష్ట పడి సాధన చేసి, కృత్రిమ కాలు తోనే నాట్య ప్రదర్శనలు ఇచ్చి అసాధ్యాన్ని సుసాధ్యం చేసిన నాట్య మయూరి జీవితమే ఆ సినిమా కథ నేపథ్యం. ఆ నర్తకే సుధా చంద్రన్. ఆమె జీవిత నేపధ్యమే మయూరి సినిమా కథా వస్తువు. ఆ సినిమాలో మయూరి పాత్ర పోషించింది స్వయాన సుధా చంద్రన్ కావడమే విశేషం. సుధా చంద్రన్ జైపూర్ వెళ్ళి కృత్రిమ కాలును అమర్చు కోవడాన్ని మయూరి సినిమాలో చూస్తాం. ఆ కృత్రిమ పాదం, కాలు రూపకర్త ఎవరో చాలా మందికి తెలియదు. ఆయనే... కాళ్ళు కోల్పోయిన ఎందరికో, కృత్రిమ కాళ్ళు అమర్చి వారి జీవితాలలో వెలుగులు నింపిన, దేశం గర్వించ దగిన ప్రముఖ శస్త్ర వైద్యుడు పి.కె.సేథీగా పేరెన్నిక గన్న ప్రమోద్ కరణ్ సేథీ. ప్రమోద్ కరణ్ సేథీ (నవంబర్ 28, 1927 – జనవరి 7, 2007) భారతీయ శస్త్ర వైద్యుడు, జైపూర్ కృత్రిమ పాదం (జైపూర్ ఫూట్) సృష్టికర్త. 1927, నవంబర్ 28 న ఉత్తర ప్రదేశ్ లోని వారణాసిలో జన్మించాడు. కాళ్ళు కోల్పోయిన అనేక మందికి కృత్రిమ కాలు అమర్చి ఎందరికో నడక నేర్పిన సేథీ గిన్నిస్ బుక్ రికార్డులో కూడా నమోదు కా బడి, ప్రశంసాపత్రం అందుకున్నాడు. 1981లో సామా జిక సేవా రంగంలో ఆసియా లోనే అత్యుత్తమమైన మెగ్సేసే అవార్డు కూడా అయన పొందాడు. భారత ప్రభుత్వం ఆయన సేవలను గుర్తిం చి పద్మశ్రీ పురస్కారంతో సత్కరిం చింది. పుట్టుకతోనే కాలు లేకుండా జన్మించిన వికలాంగులకు, విధి వంచితులై, ఎన్నో రకాలుగా కాళ్ళు కోల్పోయిన వారికి, ఎందరో సైనికు లకు, దాడుల్లో గాయపడిన అమా యకులకు ఇలా ఎందరికో, అంగ వైకల్యం కలుగ కుండా, తిరిగి నడక నేర్పాడు, జీవితాలలో వెలుగు ప్రసాదించాడు సేథీ. ఎముకల వైద్య నిపుణుడైన సేథీ 1969లో పరిచితుడైన, నిరక్షరా స్యుడైన చేతివృత్తి నిపుణుడు రామచంద్ర శర్మతో కలిసి జైపూర్ పాదాన్ని తయారు చేశాడు. కొత్త ఆవిష్కరణకు తెర లేపాడు. అంతకు ముందు, జైపూర్ పాదం తయారు చేయడానికి ముందు కృత్రిమ కాలు అమర్చు కోవాలంటే ఖర్చు ఎక్కువగా అయ్యేది. దీన్ని దృష్టిలో పెట్టుకొని సేథీ... రబ్బరు, చెక్క, అల్యూమినియంతో కృత్రిమ పాదం తయారుచేసి తక్కువ ధరలో సామాన్యులకు అందు బాటులో ఉండేలా కృషి చేశాడు. 1975 వరకు కూడా ఈ కృత్రిమ పాదాన్ని అమర్చుకున్న వారు చాలా తక్కువే. అప్ఘనిస్తాన్ యుద్ధం తరువాత జైపూర్ ఫుట్ ప్రపంచ ప్రఖ్యాతి గాంచింది. ఈ యుద్ధంలో సోవియట్ యూనియన్ (ప్రస్తుత రష్యా) అమర్చిన మందు పాతరల వల్ల కాళ్ళు కోల్పోయిన అనేక మందికి అంతర్జాతీయ రెడ్ క్రాస్ సంస్థ జైపూర్ ఫుట్‌లను అమ ర్చింది. కార్గిల్ యుద్ధంలో కాళ్ళు కోల్పోయిన అనేక సైనికులు కూడా జైపూర్ పాదాలనే అమర్చు కున్నారు. ప్రముఖ నటి సుధా చంద్రన్ కూడా జైపూర్ ఫుట్‌నే అమర్చుకొని మయూరి చిత్రంలో నటించి పలువురి ప్రశంసలు అందుకొన్న విషయం తెలిసిందే. ప్రమోద్ కరణ్ సేథీ సేవలను గుర్తించిన భారత ప్రభుత్వం పద్మశ్రీ పురష్కారంతో సత్కరించగా, అత్య ధికులకు కృత్రిమ అవయవం అమర్చినందులకు సేథీ పేరును గిన్నిస్ బుక్ లో రికార్డు చేశారు. ఆసియాలోనే అత్యుత్తమమైన మెగ్సేసే అవార్డు కూడా సేథీని వరించింది. డాక్టర్ బిసి రాయ్ అవార్డు ప్రముఖ వైద్య ఉపాధ్యాయుడిగా, 1979, పద్మశ్రీ – ప్రభుత్వం ఆఫ్ ఇండియా 1981, మాగ్సేసే అవార్డు – మనీలా, 1981, సైంటిఫిక్ అచీవ్‌మెంట్ కోసం గిన్నిస్ అవార్డు, 1982, గౌరవ ఐ.వా.ఏ. (రాజస్థాన్ విశ్వ విద్యా లయం) 1982, అత్యుత్తమ వైద్య పరిశోధనలకు ఆర్.డి.బిర్లా అవార్డు,1984, నాడ్ జాన్సెన్ లెక్చర్ అండ్ మెడల్ వరల్డ్ కాంగ్రెస్ ఆన్ ప్రోస్తేటిక్స్ అండ్ ఆర్థోయిటిక్స్, కోబ్, జపాన్ 1989, డాక్టర్ బిసి రాయ్ నేషనల్ అవార్డు ఆఫ్ ది ఇమినెంట్ మెడికల్ మ్యాన్ ఆఫ్ ది ఇయర్ న్యూ ఢిల్లీ 1989, డాక్టర్ బి. ముఖోపాధ్యాయ ఓరేషన్ ఆర్థో పెడిక్ రీసెర్చ్ అండ్ ఎడ్యుకేషన్ ఫౌండేషన్ – బరోడా 1998, గౌరవ ఫెలోషిప్, ఇండియన్ ఆర్థోపెడిక్ అసోసియేషన్ 1999, ప్రపంచ అండర్స్టాండింగ్ మరియు శాంతికి రోటరీ అంతర్జాతీయ అవార్డు శాన్ ఆంటోనియో, యుఎస్ఎ 2001, 20 వ శతాబ్దంలో అత్యుత్తమ పరిశోధనా శాస్త్రవేత్తకు అవార్డు – ఆర్థోపెడిక్ రీసెర్చ్ అండ్ ఎడ్యు కేషన్ ఫౌండేషన్ – పాట్నా 2002, నేషనల్ అకాడమీ ఆఫ్ మెడికల్ సైన్సెస్, ఇండియా – 2004, లైఫ్ టైం అచీవ్‌మెంట్ అవార్డు ఆఫ్ ఇండియన్ ఆర్థోపెడిక్ అసోసి యేషన్, డిసెంబర్ 2004 తదితర ఎన్నో అవార్డులను ఆయనను వరించాయి. కాళ్ళు కోల్పోయిన ఎందరికో కృత్రిమ కాళ్ళు అమర్చి వారి జీవితాలలో వెలుగులు నింపిన సేథీ 2007, జనవరి 7 న జైపూర్‌లో మరణించారు.

# కృతజ్ఞతలు తెలపడం మహాగుణం




సమయానుకూలంగా ప్రతిస్పందించడం, సదా కృతజ్ఞతగా ఉండడం, సహాయం చేసిన చేతులకు ప్రణమిల్లడం, శరదృతువులో పంటలను అందించిన ప్రకృతి మాతకు కృతజ్ఞతలు తెలపడం, ఆహార ధాన్యాలను ఇచ్చిన భూమాతకు పూజలు చేయడం, సుర్య చంద్రులకు ధన్యవాదాలు తెలపడం, పేదలకు సహాయం చేయడం, అభాగ్యులకు దానధర్మాలు చేయడం, చేయూతనిచ్చిన వారికి తిరిగి చేయూత ఇవ్వడం లాంటి సుగుణాలు వ్యక్తిత్వానికి ఆభరణాలుగా పని చేస్తాయి. మన జీవితాల్లో ఎన్నో ఒడుదుడుకులు, అవాంతరాలు, వైఫల్యాలు ఎదురవుతూ ఉంటాయి. పలు సందర్భాల్లో మనల్ని విజేతలుగా నిలపడానికి, బెదిరినపుడు ధైర్యం ఇవ్వడానికి, నిస్వార్థంగా సేవలు అందించిన వారికి, తడబడినపుడు ఊతకర్రగా నిలిచిన వారికి ఆయా సందర్భాల్లో ప్రేమ, భర్తిపూర్వక కృతజ్ఞతలు తెలపడం మనందరి కనీస కర్తవ్యంగా, ఓ మంచి అలవాటు కావాలి. సహాయం తీసుకొని ధన్యవాదాలు తెలపని వారు సంస్కారం లేని వారని ముద్ర వేసి దూరం పెడుతుంది నేటి పౌర సమాజం. మన దైనందిన జీవితాల్లో కృతజ్ఞతలు తెలపడం అనే మంచి లక్షణాన్ని గుర్తు చేయడానికి, ప్రజల్లో ఆ భావం పట్ల అవగాహన కల్పించడానికి ప్రతి ఏట నవంబర్ మాసంలో 4వ గురువారం అనగా 28 నవంబర్ 2024న యూఎస్‌తో పాటు పలు దేశాలు "థాంక్స్ గివింగ్ డే లేదా కృతజ్ఞతలు తెలిపే దినం" పాటించడం 1941 నుంచి ఆనవాయితీగా మారింది. ఈ వేడుకలను ముఖ్యంగా క్రిస్టియన్ మతస్థులు జరుపుకోవడం ఆచారంగా వస్తున్నది. నాటి అమెరికా అధ్యక్షుడు ఫ్రాంక్లిన్ రూస్‌వెల్ట్ ప్రతిపాదించిన ఈ దినం రోజున సెలవు దినంగా కూడా ప్రకటించుకొని, పలు చోట్ల ధన్యవాదాలు తెలిపే దినాన్ని ఒక సంతోషకరమైన ఉత్సవంగా నిర్వహిస్తారు. పంటలను చేతికి అందించే భూమాతకు కూడా కృతజ్ఞతగా ఈ వేడుకలు జరుపుకుంటారు. ఈ రోజును పంటకోతల పండుగగా కూడా నిర్వహించే సాంప్రదాయం కొన్ని దేశాల్లో కొనసాగుతున్నది. పంట కోతలు ఇంటికి చేరిన తర్వాత కుటుంబ సభ్యులు, బంధు మిత్రులతో కలిసి వేడుకగా విందులు నిర్వహించుకోవడం, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం అనాదిగా వస్తున్నది. కొన్ని దేశాల్లో ఫూట్ బాల్ లాంటి క్రీడలను కూడా నిర్వహిస్తారు.మన నిత్యజీవితంలో నిస్వార్థంగా సేవలు అందిస్తున్న వైద్యులు, ఆహారాన్ని పండిస్తున్న రైతులు, పారిశుధ్య సిబ్బంది, నిస్వార్థ ఉద్యోగులు, స్వచ్ఛంద కార్యకర్తలు, కష్టాల్లో మనల్ని ఆదుకున్న చేతులు మొదలగు అనేక మందికి మనం అనునిత్యం ధన్యవాదాలు తెలపడం మరిచి పోవద్దు. సహాయం చేసిన వారికి కృతజ్ఞతలు తెలపడంతో పాటు మనం సహాయం చేసినపుడు కృతజ్ఞతల కోసం ఎదురు చూడవద్దు. కృతజ్ఞతలు పొందడం కోసం కాదు కదా మనం సహాయం చేసిందని మరిచి పోరాదు. ఏరు దాటగానే తెప్ప తగిలేసే మూర్ఖులకు కృతజ్ఞతకు ఉన్న విలువ తెలియదు. "ఆల్ వేస్ బి థంక్ ఫుల్ టు హెల్పింగ్ హాండ్". థాంక్స్ అనే రెండు అక్షరాల పదం మహాశక్తివంతం అని, ఆ గుణం అద్భుత పేరును ఆర్జించి పెడుతుందని గుర్తుంచుకోవాలి.

# ముగిసిన నేత్ర వైద్య సేవలు





**అగ్ని ధార న్యూస్ (ఆమనగల్లు):** గురువారం నాటికి ఉచిత కంటి వైద్య శిబిరం ముగిసిన సందర్భంగా, ఈ కార్యక్రమానికి ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ మరియు టాస్క్- సి.ఓ.ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రముఖ శంకర నేత్రాలయ వారిచే ఈనెల 19వ తేదీన ప్రారంభం అయ్యి తొమ్మిది రోజుల పాటు నిర్విరామంగా కొనసాగిన ఈ ఉచిత కంటి శిబిరాన్ని దాదాపు 5000 మందికి పైగా సందర్శించగా, వీరిలో 4,000/- మందికి పైగా పరీక్షలు చేసుకోగా, కంటి చూపు సమస్యలతో ఇబ్బంది పడుతున్న దాదాపు 2800 మందికి ఉచిత కంటి అద్దాలు పంపిణీ చేయడం జరిగిందని. అదే విధంగా కంటి శుక్లాలతో బాధపడుతున్న 162 మంది పేషెంట్లను ఆపరేషన్ ప్రిపేర్ చేయగా వారిలో 150 మంది పేషెంట్లకు విజయవంతంగా ఆపరేషన్ పూర్తి చేశామని తెలిపారు. మిగతా 12 మంది పేషెంట్లు వివిధ కారణాలతో ఆపరేషన్ కి హాజరయ్యారు. నియోజకవర్గ నిరుపేదల కోసం ఐక్యత ఫౌండేషన్ ఇలాంటి కార్యక్రమాలతో పాటు నియోజకవర్గ యువతను దృష్టిలో ఉంచుకొని ముందుకు సాగుతామని నిరుద్యోగ సమస్యను అధిగమించేందుకు కృషి చేస్తామని ఇంకా పెద్ద ఎత్తున ఇలాంటి కార్యక్రమాలు కొనసాగుతాయని తెలియజేశారు. సర్జరీలు అయినా పేషెంట్లు మాట్లాడుతూ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి సేవను ఎప్పటికీ గుర్తించుకుంటామని, నియోజకవర్గ పేద ప్రజలకు పెద్ద దిక్కుగా ఉంటూ,ఇంత మంది వృద్ధులకు వికలాంగులకు కూడా విజయవంతంగా కంటి ఆపరేషన్లు పూర్తి చేసినందుకు కృతజ్ఞతలు తెలుపుతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో

శంకర నేత్రాలయ డా.శంకర్, డా.అస్థా, రాజు, శంకర నేత్రాలయ టీం సభ్యులు మరియు ఐక్యత ఫౌండేషన్ సభ్యులు రచ్చ శ్రీరాములు,నరేందర్ గౌడ్,శ్రీనివాస్ రెడ్డి,చంద్ర శేఖర్,మల్లేష్ నాయక్,అభినవ్ రెడ్డి,యూసఫ్ బాబా,మల్లయ్య,రమేష్ నాయక్,కొండల్ యాదవ్,కొండల్ రెడ్డి,రమేష్‌గౌడ్,రఘు,లింగం,మల్లేష్,శేఖర్,శ్రీపతి,శ్రీను,మహేష్ ,కళ్యాణ్,భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# ఎల్లమ్మ దేవాలయానికి 10 లక్షల మంజూరు



**అగ్నిదారన్యూస్ :ఎండపల్లి :** జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలంలోని కొండాపూర్ గ్రామానికి చెందిన గౌడ సంఘానికి ఎల్లమ్మ దేవాలయంకు తిరుమల తిరుపతి దేవస్థానం నుండి భజన మండలికి ధర్మపురి ఎమ్మెల్యే ప్రభుత్వ విప్పు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఆదేశాల మేరకు 10 లక్షల రూపాయల ప్రొజెడింగును ఉమ్మడి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పిసిసి అధికార ప్రతినిధి శైలేందర్ రెడ్డి చేతుల మీదుగా ఇవ్వడం జరిగింది. గుర్రం జనార్ధన్, సతీష్, మన్న జి తే%శీ%ధరు ,గౌడ సంఘం నాయకులు పాల్గొన్నారు

# మాల సింహగర్జన పోస్టర్ ఆవిష్కరణ



**అగ్నిదారన్యూస్ :ఎండపల్లి :** జగిత్యాల జిల్లా ఎండపల్లి మండల కేంద్రంలోఎస్సీ వర్గీకరణ ద్వారా మాలలకు మాల ఉపకులాలకు జరుగుతున్న అన్యాయాన్ని అడ్డుకునేందుకు జరుగుతున్న పోరాటంలో భాగంగా హైదరాబాదులో జరిగే డిసెంబర్ 1న జరిగే మాలల సింహగర్జనకు మాలలంతా తరలివచ్చేందుకు సిద్ధం కావాలని మాలలకు జరుగుతున్న అన్యాయాన్ని వారికి వివరించి. అలాగే పోస్టర్ ఆవిష్కరణ చేయడం జరిగినది ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు బోల్లం మల్లేశం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రెడ్డిమల్ల సత్యం ,

మండల అధ్యక్షులు రెడ్డి మల్ల తిరుపతి మరియు మండల నాయకులు గౌరీ ప్రభాకర్, కోడి గంగయ్య కంది విష్ణుమూర్తి ,దేవి రవీందర్ ,గాదం భాస్కర్, దేవి అనిల్ ,కేడం చంద్రయ్య, జువ్వ శ్రీనివాస్, బత్తుల శ్రీనివాస్ ,ఆల్క సుందర్ ,కారంగుల శ్రీనివాస్, దాసండ్ల ప్రణయ్, మేకల లక్ష్మణ్ ,నూకల దామోదర్, రెడ్డిమల్ల నవీన్, కేడం విజయ్ గౌరు చిరంజీవి గుమ్మడి వినోద్ గంధం కిరణ్ నమిలకొండ రాజలింగయ్య బంద్ర గంగాధర్ మరియు తదితర నాయకులు పాల్గొన్నారు...

# డివిజన్ పరిధి అభివృద్ధి శూన్యం





## 33వ డివిజన్ లో పూర్తిగా చెడిపోయిన రోడ్లు

## వెంటనే నూతన రోడ్లు వేయాలని డిమాండ్ చేసిన మద్దెల దినేష్.

**అగ్ని ధార న్యూస్,( రామగుండం):** రామగుండం నగర పాలక సంస్థలోని 33వ డివిజన్ పూర్తిగా అభివృద్ధికి ఆమడ దూరంలో ఉండి ఎక్కడ చూసినా సమస్యలు పుట్టగొడుగుల్లాగా పుట్టుకొస్తున్నాయని రోడ్లు పూర్తిగా చెడిపోయి అస్తవ్యస్తంగా తయారయ్యాయని స్థానిక డివిజన్ నాయకుడు మద్దెల దినేష్ 33వ డివిజన్లో పర్యటించడం జరిగిందన్నారు. అనంతరం మద్దెల దినేష్ మాట్లాడుతూ అసలు రామగుండం నగరపాలక సంస్థలోని 50 డివిజన్ల లో 33 వ డివిజన్ ఉందా తొలగించారా అని ఎద్దేవా చేశారు, ఉంటె ఎందుకు అభివృద్ధి చేస్తలేరని ఆరు ఆగ్రహం వ్యక్తం చేశారు స్థానిక కార్పొరేటర్ రోడ్లను ఎందుకు పట్టించుకోవడం లేదని కేవలం స్వార్థపూరిత పనులు చేసుకోవడానికి ప్రజల ఓట్లతో గెలిచారని వారు ప్రశ్నించారు. 33 వ డివిజన్ బర్డర్లో ఉన్న రోడ్డు అనేక సంవత్సరాలు నిర్మించకపోయేసరికి డ్రైనేజ్ కోసం తవ్వి కుండీలను పెద్దగా ఏర్పాటు చేసి రహదారి లేనందున స్థానిక డివిజన్ ప్రజలు ఇంతలా రోడ్డులో నడవనీకి వాహనదారులు వెళ్ళనీకి అనేకసార్లు రోడ్డుపైన పడి గాయాలపాలై ఆసుపత్రుల పాలవుతున్నారని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. డివిజన్ బార్డర్లోని 14-3-12 ఇంటి నంబర్ నుండి 14-3-121 ముందు పది ఫీట్లు వెడల్పుతో సుమారు 400 మీటర్ల రోడ్డు వెంటనే వేయాలని డిమాండ్ చేస్తూ, టేప్ తో కలిసి నిరసన తెలిపారు.అదే విధంగా డివిజన్ లో మరో గల్లీలో డ్రైనేజ్ కోసం అని త్రవ్వి మంచిగా ఉన్న రోడ్డును పూర్తిగా చెడగొట్టి ఇప్పటికీ రోడ్డు వేయకుండా స్థానిక ప్రజలు వర్షాకాలం వస్తే చెప్పుకోలేని ఇబ్బందులు పడుతున్నారని ఇండ్లలోకి నీళ్లు వస్తున్నాయని కావున 14-2-238 నుండి 14-2-196 వరకు కేవలం మూడు ఫీట్ల నుండి ఐదు ఫీట్ల వెడల్పు రెండు వందల మీటర్ల అదే విధంగా పరుశురాం నగర్ లో కూడా చిన్న చిన్న రోడ్లు 14-5-448 నుండి 14-5-471 వరకు 14-5-17 నుండి 14-5-59 వరకు రోడ్డు వేయాలని డిమాండ్ చేశారు. అదే విధంగా సింగరేణి ఓసిపి-5 ప్రభావిత ప్రాంతమైన 33వ డివిజన్లో క్వార్టర్లు %ఙ%-టైప్ 1355 ముందు నుండి 1368 వరకు రోడ్డు దాదాపు పది సంవత్సరాల కిందనే పూర్తిగా చెడిపోవడం వల్ల రోడ్డు మీద వాహనదారులు వెళ్లాలంటేనే భయభ్రాంతులకు గురవుతున్నారు.అదే విధంగా డి-టైప్ 1339 నుండి 1354 వరకు క్వార్ట వెనకాల అనేక రకాలుగా రోడ్డు పూర్తిగా చెడిపోయినప్పటికీ సింగరేణి యాజమాన్యం దృష్టికి అనేకమార్లు తీసుకువెళ్లడం జరిగింది కావున వెంటనే సింగరేణి యాజమాన్యం స్పందించి క్వాటర్ల ముందు, వెనుకాల రోడ్డు వెయ్యాలని యాజమాన్యాన్ని డిమాండ్ చేశారు. సింగరేణి ఆధ్వర్యంలో శిథిలావస్థకు చేరిన సింగరేణి కమ్యూనిటీ హాల్ను మినీ కమ్యూనిటీ ఏసి బ్యాంకెట్ హాల్ ను నిర్మించాలని, కమ్యూనిటీ హాల్ ముందు ప్రజల సౌకర్యార్థం కొరకు పార్కును నిర్మించాలని యాజమాన్యాన్ని డిమాండ్ చేశారు.అదేవిధంగా పరశురాంనగర్ నుండి ఫైవింక్లైన్ వెళ్లే రహదారి వెంట స్ట్రీట్ లైట్స్ ఉన్నప్పటికీ వాటికి అడ్డుగా పెద్ద పెద్ద చెట్లు ఉండడంతో వెల్తురు రాకపోవడంతో రహదారి వెంట వెళ్లే వాహనదారులకు చీకటిమయంతో ప్రమాదాలు జరుగుతున్నాయని నగరపాలక సంస్థ ఎలక్ట్రికల్ డిపార్ట్మెంట్ కు తెలియజేస్తే మాకు సంబంధం లేదు అని నిర్లక్ష్య సమాధానాలు చెబుతూ సింగరేణి యాజమాన్యం చేస్తుందని హితువు పలకడం దురదృష్టకరమని వారన్నారు. ఫైవ్ ఇంక్లైన్ సమీపంలోని మజీద్ కాంప్లెక్స్ సమీపంలో శిలవస్థకు చేరిన కల్వర్టు త్వరితగతంగా ప్రారంభించాలని, సింగరేణి యాజమాన్యం త్వరిత గతంగా 33 వ డివిజన్ కు మరో 20 సోలార్ లైట్లు మంజూరు చేయాలని , 33వ డివిజన్లో పేరుకపోయిన సమస్యలను వెంటనే సింగరేణి యాజమాన్యం, రామగుండం నగరపాలక సంస్థ కలిసి ప్రజలకు అన్ని సౌకర్యాలు కల్పించాలని మద్దెల దినేష్ డిమాండ్ చేశారు.

ఇంకా ఈ కార్యక్రమంలో డివిజన్ యువకులు పెద్దమనుషులు, మహిళలు మరియు ఆకాష్ నరేంద్ర గౌస్ శ్రీనివాస్ ప్రసాద్ రాజు రవి మహేష్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# లారీ డ్రైవర్ కు నాలుగు రోజుల జైలు శిక్ష...

## 5 గురికి జరిమానా

**అగ్ని ధార న్యూస్,( రామగుండం):** ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు పెద్దపల్లి ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ అనిల్ కుమార్ ఆధ్వర్యంలో గత కొంతకాలంగా పెద్దపల్లి పట్టణంలో నిర్వహించిన డ్రంక్,డ్రైవ్ లో పట్టుబడిన 06 మందుబాబులకు బుధవారం ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ లో ఇన్స్పెక్టర్ కౌన్సెలింగ్ నిర్వహించి మద్యం సేవించి వాహనం నడిపితే జరిగే అనర్థాల గురించి వివరించారు. డ్రంక్,డ్రైవ్ లో దొరికిన వారికి జరిమానాలు పడటమే కాకుండా ,జైలు శిక్ష కూడ పడుతుందని వారి లైసెన్సుల రద్దు కొరకు సంబంధిత అధికారులకు సిఫారసు చేస్తామని హెచ్చరించారు. కౌన్సెలింగ్ అనంతరం, డ్రంక్ అండ్ డ్రైవ్ లో దొరికిన వాహనదారులను పెద్దపల్లి కోర్ట్ లో జడ్జి ముందు 6 గురిని హాజరుపరుచగా మెజిస్ట్రేట్ ఎన్.మంజుల విచారించి 5 గురికి మొత్తం రూ.9,800/- లు జరిమానా విధించినారు.నిన్న తేదీ 26.11.2024 నా రాత్రి కర్రల లోడ్ తో ఖమ్మం నుండి కాగజ్ నగర్ వెళ్తున్న లారీ డ్రైవర్ అతిగా మద్యం సేవించి పెద్దపల్లి పట్టణం లో ప్రజలు భయభ్రాంతులకు గురి అయ్యేవిధంగా లారీ ని నడుపగ , పెద్దపల్లి ట్రాఫిక్ సి.ఐ అనిల్ కుమార్ ట్రాఫిక్ సిబ్బంది వెంబడించి పెద్దపల్లి లోని అయ్యప్ప జంక్షన్ వద్ద లారీ ని ఆపి డ్రైవర్ ను అదుపులోకి తీసుకుని బ్రీత్ అనలైజర్ తో పరిశీలించగా 306 రీడింగ్ వచ్చింది. కోర్ట్ పెద్దపల్లి లో హాజరు పర్చగా మెజిస్ట్రేట్ ఎన్.మంజుల విచారించి లారీ డ్రైవర్ నాగ్సెన్ గవండే, నివాసం.రాజురా, చంద్రపూర్ జిల్లా మహారాష్ట్ర కు 4 రోజులు జైలు శిక్ష విధించారు. మద్యం సేవించి వాహనాలు నడిపేవారి పట్ల కఠినంగా వ్యవహరించాలని న్యాయమూర్తి సూచించారు

# అనుమతి లేకుండా నడుస్తున్న ప్రైవేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోండి.

## ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి మధుసూదన్ రెడ్డి



**అగ్నిధార న్యూస్ మహమ్మదాబాద్:** మహమ్మదాబాద్: మండల కేంద్రంలో ఉన్నటువంటి గ్లోబల్ ప్రైవేట్ పాఠశాలకు అనుమతి లేకుండా నడుస్తున్నాయని ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి మధుసూదన్ రెడ్డి అన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎంఈఓ మరియు డీఈఓ కండ్లను కప్పి ప్రైవేటు పాఠశాలలు అనుమతులు లేకుండా నడుస్తున్నాయని తక్షణమే వాటిపై చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. అదేవిధంగా గ్లోబల్ స్కూల్ అని పేరు పెట్టడం . మరియు పంచశీల విద్యాలయం అని పెట్టుకోవడం జరిగింది విద్యార్థుల యొక్క తల్లిదండ్రులకు మాయమాటలు చెప్పి పాఠశాలలు నడపడానికి అనుమతి లేకుండా విద్యార్థులను విచ్చలవిడిగా అడ్మిషన్ చేసుకొని విద్యార్థులను ఇబ్బంది పెడుతున్నారు అన్నారు భవిష్యత్తులో విద్యార్థులకు అనుమతి లేని పాఠశాలలో అడ్మిషన్ అయితే తీవ్ర ఇబ్బందికి గురి అవుతారని వారు తెలిపారు. తక్షణమే పాఠశాలపై చర్యలు తీసుకోవాలని లేకపోతే జిల్లా వ్యాప్తంగా ఆందోళన చేస్తామని వారు హెచ్చరించారు.ఈ సందర్భంగా ఎంఈఓ కు మెమోరండం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు. వెంకట దుర్గాప్రసాద్. శ్రీశైలం పాల్గొన్నారు.

# పలు వివాహాలకు హాజరైన మాజీ మంత్రి




**అగ్ని ధార న్యూస్ వనపర్తి జిల్లా :**

వనపర్తి నాగవరం కళ్యాణ సాయి ఫంక్షన్ హాల్ లో జరిగిన మధుసూధన్ రెడ్డి, అనురాధ కుమారుడు విక్రమ్ సేన రెడ్డి, భవాని రెడ్డి వివాహానికి హాజరైన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేసిన రాష్ట్ర మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి జి గార్డెన్ ఫంక్షన్ హాల్ లో జరిగిన జనుంపల్లి శ్రీనివాస్ రెడ్డి రాధమ్మ గార్ల కుమారుడు పృథ్వీ రాజ్ గోపాల్ రెడ్డి మౌనిక వివాహానికి హాజరైన లిమాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు.అయన వెంట నాయకులు ప్రేమ్ నాథ్ రెడ్డి , తిరుపతయ్య యాదవ్ వైస్ ఎంపిపి చంద్ర శేఖర్ రెడ్డి సీనియర్ నాయకులు శ్రావణ్ కుమార్ , గణేష్ గౌడ్ తదితరులు ఉన్నారు.

# సమాచార హక్కు చట్టంపై ప్రభుత్వం భరోసా కల్పించాలి

## బత్తుల మహేష్ గౌడ్



అగ్నిధారన్యూస్ వనపర్తి జిల్లా :సమాచార హక్కుచట్టంపై ప్రభుత్వం సామాన్య ప్రజలకు భరోసా కల్పించాలని బత్తుల మహేష్ గౌడ్ పిలుపునిచ్చారు. సమాచార హక్కు చట్టం సాధన కమిటీ తెలంగాణ రాష్ట్ర సంయుక్త కార్యదర్శిగా ఆయన ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఈ మేరకు బుధవారం హైదరాబాద్ లోని సమాచార హక్కు చట్టం సాధన కమిటి జాతీయ కార్యాలయంలో జాతీయ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్.చంటి ముదిరాజ్ మరియు రాష్ట్ర మహిళ అధ్యక్షురాలు సూర స్రవంతి నియామక పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా మహేష్ గౌడ్ మాట్లాడుతూ కాల క్రమేణ ఆర్టీఐ యాక్ట్ చట్టం అంతరించిపోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ యంత్రాంగం సమాచారాన్ని వెల్లడించరు కారణం సక్రమంగా జరగాల్సిన పనులు అడ్డదారిలో జరుగుతున్నాయని ఆరోపించారు. ప్రభుత్వ పాలనలో పారదర్శకత అధికార యంత్రాంగంలో జవాబుదారి తనంతో ప్రజలు కోరిన సమాచారాన్ని 30 రోజుల కాలంలో సమాచారం ఇవ్వాలని కోరారు. ఆయా శాఖల పౌరసమాచార అధికారులతో జిల్లా కేంద్రంగా కమిషన్ కోర్టును ఏర్పాటుచేసి సామాన్య ప్రజలకు అందుబాటులో ఉండేవిధంగా కేసుల విచారణ ప్రక్రియ నిర్వహించి దరఖాస్తుదారుడు కోరిన సమాచారాన్ని అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లం వెంకటేశం, తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి గుండెల రాయుడు, తెలంగాణ మహిళా కార్యనిర్వహక అధ్యక్షురాలు గంగా ప్రియ రెడ్డి,లక్ష్మి ప్రియ యాదగిరి గౌడ్,వి.దయాకర్ రెడ్డి,జి.కుమార్ యాదవ్, లగ్గాని శ్రీనివాస్ గౌడ్,నరేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు సైబర్ నేరాలపై అవగాహన




**అగ్నిధార న్యూస్,(రామగుండం):** రామగుండం పోలీస్ కమిషనర్ ఎం శ్రీనివాస్ ఆదేశాల మేరకు సైబర్ క్రైమ్ ఏసీపీ వెంకటరమణ సూచనల మేరకు ఇన్స్పెక్టర్ కృష్ణమూర్తి ఆధ్వర్యంలో ప్రతిభ జూనియర్ కళాశాల మంచిర్యాల్ లోని విద్యార్థులకు సైబర్ క్రైమ్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సిఐ కృష్ణమూర్తి మాట్లాడుతూ... ప్రస్తుత జీవనవిధానంలో సెల్ ఫోన్ వినియోగం చాలా పెరిగిపోయిందని అన్నారు. ప్రతినిమిషం సెల్ ఫోన్ లేనిది ఏ పని చేయలేకపోతున్నామని, ప్రతిదీ కూడా సెల్ ఫోన్ తోనే లింక్ ఉండడంతో మన సెల్ ఫోన్ నెంబర్ కూడా మన బ్యాంక్ అకౌంట్, పాన్ కార్డ్, ఆధార్ కార్డు, పెన్షన్, పౌరసరఫరాల వినియోగానికి సంబంధించి అన్ని విధాలుగా మన సెల్ ఫోన్ నెంబర్ అవసరం ఉంటుందని అన్నారు. సోషల్ మీడియా లో కూడా %స్త్రమ్ఖఅశ్రీ%, ఫోన్ నెంబర్ తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ చేసుకుంటున్నారు దాన్ని ఆసరాగా చేసుకుని సైబర్ నేరగాళ్లు మనకు ఏదో లేనిపోని ఆశలు చూపించి అదేవిదంగా కొత్తగా పెళ్లి కార్డ్స్ ఏపీకే ఫైల్స్, డిజిటల్ అరెస్ట్ అని సైబర్ నేరాలకు పాల్పడుతున్నట్లు ఇన్స్పెక్టర్ తెలిపారు. సైబర్ నేరాల పట్ల, ర్యాగింగ్, సైబర్ క్రైమ్, మత్తు పదార్థాలు డ్రగ్స్ వంటి తదితర అంశాల పై యువత, విద్యార్థునులకు పూర్తిగా అవగాహన కలిగి ఉండి తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన అన్నారు. ఇటీవల కాలంలో మహిళలు పిల్లలను టార్గెట్ చేసుకొని సైబర్ నేరాలు పెరుగుతున్నాయని అన్నారు. యువత ఇంటర్నెట్ ను మంచికి ఉపయోగించుకోవాలి, ఇంకా పరిమితికి మించి వాడకూడదని, సైబర్ నేరగాళ్లు రోజుకో రీతిలో ప్రజలను మోసం చేసి డబ్బులను కాజేస్తున్నారని అన్నారు. ముఖ్యంగా నేను విద్యార్థి విద్యార్థినులకు సూచించేదేమిటంటే మీ సెల్ లోని ప్రొఫైల్ లో ఫోటోస్, డిపి లు ఇంకా మీ వ్యక్తిగత సమాచారం ఎవరికి చెప్పద్దు. పొరపాటున ఏదైనా సైబర్ నేరం జరిగిన వెంటనే 1930 కి కాల్ చేయాలని లేదా google లోకి వెళ్ళి www.cybercrime.gov.in పోర్టల్ ద్వారా కూడా పిర్యాదు చేయవచ్చని తెలియజేసినారు . ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపక సిబ్బంది, సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్ సిబ్బంది హెడ్ కానిస్టేబుల్ ఆట్టేము శంకర్, వెంకటేష్ , కుమార్, మహిళా కానిస్టేబుల్ మౌనిక విద్యార్థులు పాల్గొన్నారు.

# ముంపు ప్రాంత రైతులను ఆదుకోండి

**– మంత్రి శ్రీధర్ బాబును కోరిన సుందిళ్ల, జనగామ రైతులు**



**అగ్నిధార న్యూస్ మంథని :** సుందిళ్ల ప్రాజెక్టు ముంపు ప్రాంతాలైన సుందిళ్ల, జనగామ రైతులను ఆదుకోవాలని ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబును వేడుకున్నారు. బుధవారం రామగిరి మండలం సుందిళ్ల శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానంలో జరుగుతున్న లక్ష్మీనరసింహస్వామి యాగానికి వచ్చిన మంత్రిని కలిసి గత కొన్ని సంవత్సరాలుగా ప్రాజెక్టు నిర్మాణంతో తమ పంటపొలాలు మునిగిపోయాయని, వాటికి నష్టపరిహారం ఇవ్వకుండా కాలయాపన చేస్తున్నారన్నారు. అటు భూమి కోల్పోయి ఇటు పంట చేసుకునే అవకాశం లేకపోవడంతో నానా విధాలుగా ఇబ్బంది పడుతూ ఆర్థికంగా కూడా చాలా నష్టపోయామని, ఇప్పటికైనా సుందిళ్ల జనగామ ముంపు ప్రాంత రైతులకు నష్ట పరిహారం ఇప్పించాలని మంత్రికి వినతిపత్రం అందజేశారు.వారి విజ్ఞప్తి కి మంత్రి సానుకూలంగా స్పందించారు. మంత్రిని కలిసిన రైతులు సుందిళ్ల మాజీ సర్పంచ్ మందల బక్కారెడ్డి, రుద్ర బట్ల వామన్, గోపాల్ జీ, మందల దేవేందర్ రెడ్డి, గర్రెపల్లి వెంకన్న గౌడ్, ముంపు ప్రాంత రైతులు తదితరులు పాల్గొన్నారు.

# జగదేవపూర్ లో ఘనంగా 75వ రాజ్యాంగ దినోత్సవం



**అగ్నిధార న్యూస్ సిద్దిపేట జిల్లా (సిద్దిపేట జిల్లా)**జగదేవపూర్నవంబర్ 26 75వ భారత రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకుని జగదేవపూర్ మండల కేంద్రంలోనీ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద జై భీమ్ యూత్ కమిటీ ఆధ్వర్యంలో డాక్టర్. బీ ఆర్.అంబేద్కర్ కి పూల మాల వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్బంగా జై భీమ్ యూత్ కమిటీ అధ్యక్షుడు మచ్చ హరీష్ మాట్లాడుతూ బాబాసాహెబ్ అంబేద్కర్ కృషిని ఆయన త్యాగాన్ని గుర్తు చేసుకుని రాజ్యాంగ పరిరక్షణలో తమంత భాగస్వాములు అవుతామని, ప్రజాస్వామ్యం మనుగడలో భారత రాజ్యాంగాన్ని కీలకపాత్ర, దేశానికి ఆత్మ వంటి భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవడం మనందరి బాధ్యత ప్రభుత్వాలు రాజ్యాంగ ఫలాలను అన్ని వర్గాలకు అందజేయాలని కోరుతూ అలాగే యువత సరైన ఆయన అడుగు జాడల్లో నడుస్తూ రాజ్యాంగం ఫలాలను ఆస్వాదించి మంచి భవిష్యత్తుని నిర్మించుకోవాలి అని అన్నారు. అదేవిధంగా కానిస్టేబుల్ నూతనంగా శిక్షణ పూర్తి చేసుకున్న గడ్డం నవీన్ ను నాయకులు శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ బాలేశం గౌడ్ ఎంపిటిసి కవిత శ్రీనివాస్ రెడ్డి మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు పనుగట్ల శ్రీనివాస్ గౌడ్ గ్రామ శాఖ అధ్యక్షుడు బుద్ధ నాగరాజు కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రీనివాస్ రెడ్డి కొంపల్లి కర్ణాకర్ మాజీ వార్డ్ మెంబర్స్ మచ్చ గణేష్ కొంపల్లి మహేష్ బుద్ధ సత్యం నాయకులు దాచారం కనకయ్య కొంపల్లి శ్రీనివాస్ యూత్ నాయకులు శీను భాస్కర్ ప్రశాంత్ బాలకృష్ణజై భీమ్ యూత్ కమిటీ అధ్యక్షుడు ప్రణీత్ మచ్చ అరవింద్ ఆకాష్ చక్రి గడ్డం నవీన్ గడ్డం ప్రణయ్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థి దశలో క్రమశిక్షణ చాలా ముఖ్యం




**అగ్నిధార న్యూస్,(రామగుండం):** రామగుండం పోలీస్ కమీషనరేట్ పెద్దపల్లి జోన్ రామగుండం పోలీస్ స్టేషన్ పరిధి తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెంటిల్ స్కూల్ అండ్ జూనియర్ కళాశాల రామగుండం లో విద్యార్థుల కు ఎస్ సంధ్య రాణి ఆధ్వర్యంలో మహిళల రక్షణకు ఉన్న చట్టాల గురించి, షీటీమ్ నిర్వహిస్తున్న విధుల గురించి, షీటీమ్ ద్వారా ఎలా రక్షణ పొందొచ్చు అనే అంశాల గురించి, ర్యాగింగ్/ ఇవిటీజింగ్/ పోక్సో/ షీ టీమ్స్/ యాంటీ హ్యూమెన్ ట్రాఫికింగ్ సైబర్ నేరాలు,నూతన చట్టాల గురించి అవగాహనా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ..., అపరిచిత వ్యక్తుల యొక్క ఫోన్ కాల్స్, మాటలు నమ్మవద్దు, సోషల్ మీడియాకు ఎంత దూరం ఉంటే భవిష్యత్ అంత మంచిగా ఉంటుంది. మహిళల భద్రతకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటాం మహిళల భద్రత మా ముఖ్య బాధ్యత. చదువుకునే సమయములో చెడు అలవాట్లకు బానిస కావొద్దు అన్నారు, ప్రతి ఒక్కరూ చదువుపై దృష్టి సారించాలని, అప్రమత్తంగా ఉండాలన్నారు. చదువుకోవడం వలన భవిష్యత్తు ఉన్నతంగా ఉంటుందని అన్నారు. పిల్లలను చదివించటానికి తల్లిదండ్రులు చేస్తున్న కష్టాన్ని మనసులో పెట్టుకొని చదువుపై శ్రద్ధ వహించాలని మరియు సామాజిక రుగ్మతల గురించి సెల్ఫోన్ కు ఎంత దూరం ఉంటే అంత మంచిది సెల్ ఫోన్ వల్ల ఎంత మంచి ఉందో అంత చెడు ఉంది దానికి అలవాటు పడి బానిసలు కావద్దు విద్యార్థి దశ చాలా కీలక కష్టపడే తత్వం కష్టపడి చదువుకోవడం చాలా ముఖ్యమని మహిళలను ఎవరైనా వేధింపులకు గురి చేస్తే మరియు అవహేళనగా మాట్లాడిన వెంటనే డయల్ 100 లేదా స్థానిక పోలీస్ కు ఫోన్ చేసి సమాచారం అందించాలని సమాచార అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచడం జరుగుతుందని తెలిపారు. మరియు నూతన చట్టాల గురించి నూతన చట్టాలలో మహిళల రక్షణకు పెద్దపీట వేయడం జరిగిందని అవగాహన కల్పించారు.

పాఠశాలకు వెళ్లే రహదారి బాగా లేదని పాఠశాలకు చేరుకోవడంలో అసౌకర్యం, ఇబ్బందులు ఎదురవుతున్నాయని విద్యార్థులు ఈ సందర్భంగా ఎస్ఐ కి తెలిపారు. వెంటనే ఎస్ఐ సంధ్య స్పందించి స్థానికుల సహకారంతో రోడ్డుపై ఉన్న గుంతలను మొరం మట్టి, కంకరతో పూడ్చి విద్యార్థులకు, స్థానికులకు రోడ్డు సౌకర్యం కల్పించారు.

# ప్రజా విశ్వాసం కోల్పోయిన ప్రతిపక్ష పార్టీలు

**రైతులు, ప్రజలారా ! ప్రతిపక్షాల మాటలు నమ్మకండి**

**30 న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహబూబ్ నగర్ జిల్లా రైతు పండుగ సదస్సును విజయవంతం చేయండి**

**రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ డాక్టర్ జీ. చిన్నారెడ్డి**




అగ్ని ధార న్యూస్ వనపర్తి జిల్లా :ప్రతిపక్ష పార్టీలు ప్రజా విశ్వాసాన్ని కోల్పోయాయని రాష్ట్ర ప్రణాళిక సంఘం వైస్ చైర్మన్ డాక్టర్ జి చిన్నారెడ్డి అన్నారు,బుధవారం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సచివాలయం మీడియా సెంటర్లో చిన్నారెడ్డి విలేకరులతో మాట్లాడారు.ప్రతి చిన్న అంశాన్ని భూతద్దంలో చూపడమే ధ్యేయంగా ప్రతిపక్ష పార్టీల నాయకులు పనిచేస్తున్నారని చిన్నారెడ్డి విమర్శించారు. రాష్ట్రంలో ప్రతిపక్ష పార్టీలు నిర్మాణాత్మక పాత్రను పోషించాల్సి ఉండగా, అందుకు భిన్నంగా సంకుచిత మనస్తత్వంతో.. ఇష్టారితిన వ్యవహరిన్నాయని చిన్నారెడ్డి ధ్వజమెత్తారు.ప్రజలు తిరస్కరించడం వల్ల అధికారం కోల్పోయిన అసహనంతో ఒక పార్టీ, మతతత్వ వాదంతో అడ్డదారిన అందలం ఎక్కేందుకు మరికొన్ని పార్టీలు కుట్రపూరితంగా వ్యవహరిస్తున్నాయని చిన్నారెడ్డి ఆరోపించారు. రైతులు, ప్రజలు ప్రతిపక్ష పార్టీల నాయకులు మాటలను నమ్మవద్దని చిన్నారెడ్డి పిలుపునిచ్చారు.

రైతు సంక్షేమం కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎంతో కృషి చేస్తున్నారని, అందులో భాగంగా రెండు లక్షల రూపాయల వరకు రుణమాఫీని చేశారని చిన్నారెడ్డి గుర్తు చేశారు. కొన్ని అంశాలలో సాంకేతిక కారణాల వల్ల రుణమాఫీ డబ్బులు రైతులకు జమ కాలేదని, త్వరలోనే వారికి కూడా రుణ మాఫీ జరిగి తీరుతుందని చిన్నారెడ్డి వివరించారు.

రాష్ట్ర ప్రభుత్వం పాలన విజయవంతంగా ఒక సంవత్సరం పూర్తి చేసుకుంటున్న సందర్భంగా మహబూబ్నగర్ జిల్లా కేంద్రం శివారులోని భూత్పూర్ అమిస్తాపూర్ ప్రాంతంలో ఈనెల 30న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బహిరంగ సభలో ప్రజలను రైతులను ఉద్దేశించి మాట్లాడుతారని, ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని చిన్నారెడ్డి పిలుపునిచ్చారు. ఈనెల 28 29 30 తేదీల్లో భూత్పూర్ ం అమిస్తాపూర్ ప్రాంతంలో మూడు రోజులపాటు రైతు పండుగ సదస్సు జరగనుందని, ఈ సదస్సు ఎగ్జిబిషన్లో 150 స్టాల్స్ ను ఏర్పాటు చేస్తున్నారని, వ్యవసాయం దాని అనుబంధ సంస్థలకు సంబంధించిన అంశాలను ఈ ఎగ్జిబిషన్ లో ప్రదర్శిస్తారని చిన్నారెడ్డి తెలిపారు.

ఈనెల 28న ఈ ఎగ్జిబిషన్ ను రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రారంభిస్తారని అన్నారు.ఈ ఎగ్జిబిషన్లో ఆధునాతన వ్యవసాయ పరికరాలను ప్రదర్శిస్తారని ప్రత్యేకంగా డ్రోన్ టెక్నాలజీ పై అవగాహన కల్పించనున్నట్లు ఆయన తెలిపారు.వర్షపాతం తక్కువగా ఉన్న మహబూబ్ నగర్ జిల్లాలో రైతులు వర్షాలపై ఆధారపడి చేశారని 2004లో వైయస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత భీమా, కల్వకుర్తి ఎత్తిపోతల పథకం, కోయిల్ సాగర్, నెట్టెంపాడు, రామనపాడు వంటి ప్రాజెక్టులకు ఏకకాలంలో 7,000 కోట్ల రూపాయల ను విడుదల చేయడం వల్ల దాదాపు 10 లక్షల ఎకరాల భూమి సాగులోకి వచ్చిందన్నారు. ఆర్డీఎస్, జూరాల ప్రాజెక్టు పూడిక తీత పనులు పూర్తి అయ్యాక, పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల -2 పథకాల వల్ల మహబూబ్నగర్ జిల్లా 20 లక్షల ఎకరాల భూమి సాగులోకి వచ్చి సస్యశ్యామలం అవుతుందన్నారు. గత పదేళ్ల కాలంలో అప్పటి ప్రభుత్వం వ్యవసాయ పనిముట్ల పంపిణీ మరిచిపోయిందని, స్ప్రింక్లర్స్, డ్రిప్ ఇరిగేషన్ విస్మరించిందని చిన్నారెడ్డి అన్నారు.మహబూబ్ నగర్ జిల్లా రైతు పండుగా ఎగ్జిబిషన్ విజయవంతం చేయాలని చిన్నారెడ్డి పిలుపునిచ్చారు.

ఈ విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి బందూలాల్, విశ్రాంత వ్యవసాయ శాఖ ఉన్నతాధికారులు బొమిరెడ్డి కృపాకర్ రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి లు ఉన్నారు.

# ప్రభుత్వం నిర్లక్ష్యంతోనే గురుకులాల్లో రోజుకో విద్యార్థి మృతి

**యువమోర్చా రాష్ట్ర అధ్యక్షులు సేవెళ్ల మహేందర్**



**అగ్ని ధార న్యూస్ వనపర్తి జిల్లా:** వనపర్తి జిల్లా కేంద్రంలోని లక్ష్మీ కృష్ణ గార్డెన్స్ లో బీజేవైఎం జిల్లా అధ్యక్షులు ఏ.రాజశేఖర్ గౌడ్ అధ్యక్షతన క్రియాశీల సభ్యత్వ నమోదు మరియు గద్వాల వనపర్తి నాగర్ కర్నూల్ జిల్లా బీజేవైఎం సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగింది ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర యువ మోర్చా అధ్యక్షుడు మహేష్ గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం వల్ల హాస్టల్లో రోజుకు విద్యార్థి మరణిస్తున్నారని అన్నారు.సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన భారతీయ జనతా పార్టీ యువమోర్చా రాష్ట్ర అధ్యక్షులు సెవెళ్ల మహేందర్ మాట్లాడుతూ బీజేపీ చేపట్టిన సభ్యత్వ నమోదుకు రాష్ట్రవ్యాప్తంగా విశేష స్పందన లభించిందని రాష్ట్రంలో 36 లక్షల సభ్యత్వాలు మరియు వనపర్తి జిల్లాలో రాష్ట్ర పార్టీ లక్ష్యానికి 80 శాతం పూర్తి కావడం సంతోషకరమని వనపర్తి జిల్లాలో యువమోర్చా జిల్లా మరియు మండల కమిటీలు కూడా సభ్యత్వ నమోదులో తమకు సూచించిన లక్ష్యం సాధించుటకు తీవ్రంగా శ్రమించారని పేర్కొన్నారు.తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఏడాది కావస్తున్న అతి ముఖ్యమైన విద్యాశాఖకు మంత్రిని నియమించకపోవడం విద్యాశాఖ పై నిర్లక్ష్యానికి నిదర్శనమని విద్యార్థుల భవిష్యత్తుకు సంబంధించి ఏ మంచి నిర్ణయం తీసుకున్న యువమోర్చా మద్దతుగా ఉంటుందని అదే సమయంలో ఉత్తర దక్షిణ భాగాలుగా విడదీసి వివక్షకు గురి చేస్తే దానికి రెట్టింపు స్థాయిలో పోరాటం సాగిస్తుందని ఆదిలాబాద్ నుండి పాలమూరు వరకు విద్యార్థుల శ్రేయస్సు కొరకు ఒకే రకమైన ప్రోత్సాహం అవసరమని విద్యాశాఖకు మంత్రి లేకపోవడం చేత గురుకుల పాఠశాలలో రోజు విద్యార్థులు మరణ వార్తలు చూసి వారి తల్లిదండ్రులు తీవ్ర దిగ్భ్రాంతికి గురవుతున్నారని బాసర ట్రిబుల్ ఐటీ పాలమాకుల జగిత్యాల మెదక్ నేడు వనపర్తి జిల్లా మదనాపురం లో విద్యార్థి ఆత్మహత్య చేసుకోవడం విద్యాశాఖ పై రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్యమని వెంటనే గురుకుల పాఠశాలలో నోడల్ అధికారుల నియామకం మరియు స్కూళ్లలో హడ్ హాక్ కమిటీలు ఏర్పాటు చేసి సమస్యలను పరిష్కరించాలన్నారు.

6 మోసాలు 66 అబద్దాలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ రాష్ట్రంలో ఉద్ధరించారని విజయోత్సవాలు నిర్వహిస్తున్నారో ప్రజలు అయోమయంలో పడ్డారని స్కూటీ ల పేరుతో విద్యార్థినులను, నిరుద్యోగ భృతి పేరుతో నిరుద్యోగులను,మహాలక్ష్మి పేరుతో మహిళలను,ఆసరా పెన్షన్ల పేరుతో వృద్ధులను,వికలాంగులను, రుణమాఫీ రైతు బంధు పేరుతో రైతులను, రైతు కూలీలను, బోనస్ పేరుతో రైతాంగాన్ని, తులం బంగారు పేరుతో కొత్తగా పెళ్లి చేసుకున్న జంటలను మోసం చేశారని 500 కు సిలిండర్ లేదు, 200యూనిట్ల ఉచిత విద్యుత్తు లేదు ఏడాది పూర్తయిన రెండు లక్షల కాదు కదా 20వేల ఉద్యోగాలు కూడా ఇవ్వకుండా సబండవర్ణాలను మోసం చేసిన రేవంత్ రెడ్డి ఏదో సాధించినట్లు ఉత్తర కుమార ప్రగల్భాలతో పత్రిక టీవీ ప్రకటనలతో విజయోత్సవాల పేరిట యాత్రలు చేస్తూ తెలంగాణ ప్రజల సొమ్మును దుర్వినియోగం చేస్తున్నాడని తీవ్రంగా దుయ్యబట్టారు.

కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు డి నారాయణ సర్పంచుల సంఘం మాజీ రాష్ట్ర అధ్యక్షులు మంటేపల్లి పురుషోత్తం రెడ్డి ఓబీసీ మోర్చా రాష్ట్ర నాయకులు బీ శ్రీశైలం యువమోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి కదిరే మధు యు మోర్చా రాష్ట్ర కార్యదర్శి మంత్రి సుధీర్ యు మోర్చా జిల్లా ఇన్చార్జి అరవింద్ రెడ్డి యువమోర్చా ప్రధాన కార్యదర్శి రాజశేఖర్ పట్టణ అధ్యక్షులు ఎద్దుల రాజు తదితరులు ఉన్నారు.

# యంత్రాలను పూర్తిస్థాయిలో వినియోగించాలి.

### ఏ.పి.ఏ జి.యం.కొప్పుల వెంకటేశ్వర్లు



**అగ్నిధార(రామగిరి మండలం) :** పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం రామగుండం అర్జీ త్రీ పరిధిలో గల అడ్రియాల ప్రాజెక్ట్ లో యంత్రాలను పూర్తి స్థాయిలో వినియోగించి నిర్దేశించిన లక్ష్యాలను సాధించాలని అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొప్పుల వెంకటేశ్వర్లు అన్నారు.ఏ.పి.ఏ

అడ్రియాల లాంగ్ వాల్ ప్రాజెక్ట్ ఆవరణలో నూతనంగా కొనుగోలు చేసిన జి.సి.ఎల్ 215 కు చెందిన ఎఫ్.బి.ఎల్ (డీజిల్) యంత్రాన్ని అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొప్పుల వెంకటేశ్వర్లు ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యంత్రాలను పూర్తి స్థాయిలో వినియోగించి నిర్దేశించిన లక్ష్యాలను భద్రత తో సాధించుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమం లో ప్రాజెక్ట్ అధికారి కొలిపాక నాగేశ్వరరావు, మేనేజర్ కోరెం జనార్ధన్,ప్రాజెక్ట్ ఇంజనీర్ టి.రఘురాం,అధికారులు బాలరాజు,వేణు కుమార్,రవిచంద్ర, గుర్తింపు,ప్రాతినిధ్య సంఘాల ఫిట్ కార్యదర్శులు ఇ.గంగాధర్,మండల కొమురయ్య, పాల్గొన్నారు.

# ఆర్ డి ఓ ఆకస్మిక తనిఖీ



**అగ్నిధారన్యూస్ "(సంగారెడ్డి)"** సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ ఆర్డీవో రామ్ రెడ్డి ఎస్సీ కళాశాలబాలుర వసతి గృహాన్ని అస్మికంగా తనిఖీ చేశారు. వసతి వసతి గృహ పరిసరాలను, వంటగదిని,సామాగ్రి గదిని మరియు మరుగుదొడ్లను పరిశీలించినారు. సామాగ్రి గది యందు విద్యార్థులకు అందజేస్తున్న భోజన సరుకుల నాణ్యతను పరిశీలించారు. విద్యార్థులకు అందజేస్తున్న అన్నం పప్పు కూరగాయలు గుడ్లు మరియు మజ్జిగ యొక్క నాణ్యతను పరిశీలించారు. అనంతరం విద్యార్థులు నివసిస్తున్న ప్రతి గదిని సందర్శించి రూమ్లలో ఉన్న విద్యార్థులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. వసతి గృహం యందు వర్షాకాలంలో రూఫ్ లీకేజ్ గురించి విద్యార్థులు తెలియజేయడం జరిగింది. వసతి గృహం యందు రిపేర్లకు కావలసిన ఎస్టిమేషన్ గురించి ఇంజనీరింగ్ అధికారులను ఆదేశిస్తానని తెలియజేయడం జరిగింది.అనంతరం విద్యార్థులు ఆరోగ్యం గురించి మాట్లాడుతూ వైద్య పరీక్షలు నెలవారీగా జరుగుతున్నాయా లేదు తెలుసుకోవడం జరిగింది. అనంతరం వసతి గృహ సంక్షేమ అధికారి కృష్ణవంశీ వసతి గృహ వంట సిబ్బందితో మాట్లాడి పిల్లలకు వండే ఆహారాన్ని పూర్తి పరిశుభ్ర వాతావరణంలో వండి, వేడిగా ఉన్నప్పుడే విద్యార్థులకు అందజేయవలసిందిగా ఆదేశించడం జరిగింది.

# అసిస్టెంట్ లేబర్ కమిషనర్ కి సన్మానం

### అసిస్టెంట్ లేబర్ కమిషనర్ ని కలిసిన ఆర్జి త్రీ పర్సనల్ విభాగాధిపతి

**అగ్నిధార(రామగిరి మండలం) :** పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం రామగుండం అర్జీ త్రీ మంచిర్యాల రీజియన్ నూతన అసిస్టెంట్ లేబర్ కమిషనర్(సెంట్రల్)గా పదవీ బాధ్యతలు స్వీకరించిన యం.డి.యూసుఫ్ చౌటుపల్లి ని రామగుండం లోని వారి కార్యాలయం నందు రామగుండం అర్జీ త్రీ ఏరియా పర్సనల్ విభాగాధిపతి బి.సుదర్శనం మర్యాద పూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా వారికి పుష్పగుచ్ఛాన్ని అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. తదుపరి శాలువాతో వారిని సన్మానించారు. అనంతరం రామగుండం అర్జీ త్రీ ఏరియాకు సంబంధించి పెండింగ్ లో ఉన్న కేసులను పరిష్కరించేందుకు సహకారం అందించాలని కోరారు.వారి తో పాటు ఐఈ డిజియం కె.చంద్రశేఖర్,సీనియర్ పర్సనల్ అధికారి పి.రాజేశం,తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి క్వార్టర్స్ లో అసాంఘిక కార్యకలాపాలు



**అగ్ని ధార న్యూస్. మందమర్రి మండల్. నవంబర్ 27.** కోల్ బెల్ట్ రామకృష్ణాపూర్ పట్టణంలో సింగరేణి యాజమాన్యం గతంలో అధికారుల కొరకు బీ టైప్ క్వాటర్లను నిర్మించగా ప్రస్తుతం అవి మందుబాబులకు, సాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారాయి. కనకదుర్గ కాలనీ ఎదురుగా బీ టైప్ క్వాటర్లను అనుకోని గత కొన్నేళ్లుగా ప్రతి ఆదివారం సంత కొనసాగుతుంది. సింగరేణి ఆధ్వర్యంలో నిరాటంకంగా సంత జరుగుతుండేది. సుమారు పదిహేనేళ్లుగా క్వార్టర్లు ఖాళీగా ఉండడంతో యాజమాన్యం ఆ ఏరియాలో వీధిదీపాలు ఏర్పాటు చేయకపోవడంతో.. ప్రస్తుతం నిర్మానుష్యంగా ఉండటంతో మందుబాబులకు అడ్డాగా మారింది. పట్టణంలోని భగత్ సింగ్ నగర్, నాగార్జున కాలనీ, ఆర్.కె.4 గడ్డ, శాంతి నగర్, అబ్రహం నగర్, అంబేద్కర్ నగర్, సర్దార్ వల్లభాయ్ నగర్, ఇందిరా నగర్, రామ్ నగర్, ఠాగూర్ నగర్, విద్యానగర్ మొదలైన ఏరియాలకు చెందిన మహిళలు కాలినడకన ఆదివారం సంతకు రావాలంటే భయభ్రాంతులకు గురవుతున్నారు. ప్రతి క్వార్టర్లో ఎక్కడ చూసినా మద్యం బాటిళ్లు, ప్లాస్టిక్ గ్లాస్లతో దర్శనమిస్తున్నాయి. రాత్రి పగలు అనే తేడా లేకుండా ఖాళీ క్వాటర్స్ లో అసాంఘిక కార్యకలాపాలు జరుగుతున్నట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు. పోలీస్ పెట్రోలింగ్ వ్యవస్థ ఉన్నా అసాంఘిక కార్యకలాపాలు విచ్చలవిడిగా సాగుతోంది. పోలీసుల గస్తీ పెంచితే అసాంఘిక కార్యకలాపాలకు కొంతవరకు అడ్డుకట్ట వేయవచ్చని ప్రజలు కోరుతున్నారు. ఇప్పటికైనా సింగరేణి అధికారులు స్పందించి బీ టైప్ ఖాళీ క్వాటర్స్ ప్రాంతంలోని చెట్లను తొలగించి, వీధి దీపాలను ఏర్పాటు చేయాలని స్థానికులు కోరుతున్నారు.

# కామ్రేడ్ పోటు ప్రసాద్ మరణం సిపిఐ పార్టికి తీరని లోటు.



**అగ్నిధారన్యూస్ గోదావరిఖని :** ఖమ్మం జిల్లా పార్టీ కార్యదర్శిగా పనిచేస్తున్న రాష్ట్ర పార్టీ కార్యవర్గ సభ్యులు, రాష్ట్ర ఏఐటీసీ నాయకులు కామ్రేడ్ పోటు ప్రసాద్ అకస్మాత్తుగా వాకింగ్ లోనే 60 సంవత్సరాలు నిండకుండానే మరణించడం చాలా దురదృష్టకరం. రాష్ట్ర ఏఐఎస్ఎఫ్ లో పనిచేసి విద్యార్థి ఉద్యమంలో, తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో కూడా పోటు ప్రసాదు కీలకంగా పనిచేశారు. హైదరాబాదులో జరిగిన విద్యుత్ ఉద్యమం పోరాటంలో పోలీసుల దెబ్బలు, గుర్రాలతో తొక్కించి గాయపరిచినా ఆ రోజుల్లో ధైర్యంగా పోలీసులని ఎదుర్కొని అరెస్టయ్యారు. అలాగే భూ సమస్య పైన కామ్రేడ్ నారాయణ, కామ్రేడ్ రాఘవులు నిరాహార దీక్ష చేస్తున్న సమయంలో ఖమ్మంలో భూ పోరాటంలో పాల్గొని పోలీసులతో దెబ్బలు తిని రక్తం కారుతున్నా వెనుతిరగకుండా నిలబడ్డాడు. కామ్రేడ్ పువ్వాడ నాగేశ్వరరావు, కామ్రేడ్ సిద్ది వెంకటేశ్వర్లు, కామ్రేడ్ చౌదరికి, నాకు అత్యంత సన్నిహితుడు. రాష్ట్ర పార్టీ సమావేశాలలో కీలకమైన అంశాల పైన చక్కగా విశ్లేషణ చేసి మాట్లాడే మేధావి కామ్రేడ్ పోటు ప్రసాద్. ఖమ్మంలో పార్టీ స్టడీ సర్కిల్ పెట్టి అనేకమందికి పార్టీ పట్ల, ఇతర విద్య అంశాల పట్ల అవగాహన కల్పించడంలో, ఇప్పటికీ విద్యార్థి యువజన సంఘాలకు దిశా దశ నిర్దేశించడంలో చురుకుగా పాల్గొంటున్నాడు. నల్గొండ జిల్లా రంగాపురం లో పోటు ప్రసాద్ గారు పుట్టారు.ఆయన తండ్రి రాఘవయ్య గారు అనేక సంవత్సరాలు జైలు జీవితం అనుభవించారు. అనేక కేసుల్లో ఇరికించబడ్డారు. పోటు ప్రసాద్ నాయనమ్మ ఎర్రమ్మ తెలంగాణ రజాకార్లు, పోలీసులు పెట్టిన బాధలకు ఊరు విడిచి ఆంధ్రాలో తల దాచుకోవాల్సిన పరిస్థితి వచ్చింది. ఆమె చాకలి ఐలమ్మ లాగా వీర వనిత. వారి కుటుంబం మొత్తం కమ్యూనిస్టు పార్టీని వదలకుండా ఉన్నారు. ఆస్తులు అన్ని కరిగిపోయినా ఉత్తమ కమ్యూనిస్టు గానే ఉన్నాడు ప్రసాద్. ఆయన అక్క పోటు కళావతి పార్టీలో కీలకంగా పనిచేస్తూ రాష్ట్ర మహిళా సమాఖ్య అధ్యక్షురాలుగా పనిచేసింది. మహిళా సమైక్య ఉద్యమంలో కీలకంగా పాత్ర పోషిస్తుంది. ప్రసాద్ అన్నా తమ్ముడు ఆయన మేనకోడలు అందరూ కూడా కమ్యూనిస్టు పార్టీలోనే ఉంటూ యాక్టివ్ గా పాల్గొంటున్నారు. పార్టీ ఎలాంటి కార్యక్రమం చేసిన వారి కుటుంబం మొత్తం ముందుంటుంది. అటువంటి ప్రసాదు రెండుసార్లు గుండె ఆపరేషన్ చేయించుకుని ఉదయం నుండి సాయంత్రం వరకు పెద్ద ఎత్తున పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో మునిగిపోయి చనిపోవడం బాధాకరం. పార్టీ ఏ బాధ్యత ఇచ్చినా పట్టుదలతో కర్తవ్య దీక్షతో నిర్వహించే ఉత్తమ కమ్యూనిస్టు పోటు ప్రసాద్. పుస్తకాలు చదవడం, విషయాలపై అవగాహన పెంచుకోవడంలో మంచి అధ్యయనశాలి. సైదాంతిక సమస్య వచ్చినప్పుడు చాలా గొప్పగా కమ్యూనిస్టు పార్టీ సిద్ధాంతాన్ని, మార్క్సిస్టు సిద్ధాంతాన్ని ఇతరులకు చెప్పి ఒప్పించడంలో ఎంతో నేర్పరి. పోటు ప్రసాద్ మరణం పార్టీకి తీరని లోటు. వారికి మా విప్లవ జోహార్లు.

# క్రియాశీల కార్యకర్తల సమావేశం



**అగ్నిధారన్యూస్ గోదావరిఖని :**బుధవారం రోజు భారతీయ జనతా పార్టీ రామగుండం నియోజకవర్గం పరిధిలో ఉన్న గోదావరిఖని లోని ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో భారతీయ జనతా పార్టీ క్రియాశీల సభ్యత్వ పొందిన 100కార్యకర్తల , ముఖ్య కార్యకర్తలు100 వందమంది తో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశానికి బిజెపి పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గొట్టముక్కల సురేష్ రెడ్డి హాజరై కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతూ..రామగుండం అసెంబ్లీ నియోజకవర్గం మన యొక్క పార్టీ అత్యంత బలంగా ఉందని రాబోయే స్థానిక ఎన్నికలు వస్తున్న సందర్భంగా మనం స్థానికంగా గ్రామ పంచాయతీ మున్సిపల్ ఎన్నికల్లో కలిసికట్టుగా పనిచేసి మన యొక్క పార్టీ ఎజెండాను అన్ని ఎన్నికల్లో ఈ విధంగా కార్యకర్తలు అందరూ సమిష్టిగా పనిచేసే కార్యకర్తల అందరికీ కోరడం జరిగింది. ఇప్పటినుండి ప్రతి కార్యకర్త ప్రతి ఇంటికి తిరుగుతూ నరేంద్ర మోడీ సంక్షేమ పథకాలు అభివృద్ధి పథకాలు ప్రజలందరికీ అందే విధంగా కృషి చేయాల్సిందిగా కోరడం జరిగింది. ప్రజలందరూ బిజెపి పార్టీ వైపు చూస్తున్నారని కాబట్టి మీరు అందరు కూడా ప్రజ ప్రతినిధులుగా ఎన్నుకోవాలి అంటే పార్టీలోనే ఆ ప్రభుత్వం విజయంలను ప్రజలందరికీ చేరే వేసినప్పుడే సాధ్యమవుతుందని ఇప్పటినుండి కార్యకర్తలు ఆదిశలో పనిచేయాలని తెలియజేయడం జరిగింది. అనంతరం సురేష్ రెడ్డికి 110 క్రియాశీల కార్యకర్తల సభ్యత ఫామ్ సమర్పించడం జరిగింది.ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు బిజెపిఎస్సీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాజీపేట శివాజీ, స్టేట్ మహిళా మోర్చా ఎగ్జిక్యూటివ్ నెంబర్ సోమవారపు లావణ్య, బిజెపి నాయకులు పెద్దపల్లి రవీందర్, దాసరి శ్రీనివాస్, ముకిరి రాజు, సులువ లక్ష్మీనరసయ్య, మహవాది రామన్న, జనగామ శివరామ కృష్ణ, తిలక్ నగర్ మండల అధ్యక్షులు గోపగాని నవీన్ గౌడ్, ఆకులశశికుమార్, జి మంజుల, వసంత, లక్ష్మి, గంద్ర స్వరూప, పాలకుర్తి మల్లేష్, బూడిద రమేష్, సురేష్, చుక్కల రాములు, లింగం నాయక్, అధిక సంఖ్యలో బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఢిల్లీలోఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రిని కలిసిన పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీ



**అగ్నిధారన్యూస్ గోదావరిఖని:** పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీ కృష్ణ ఢిల్లీలో ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ని కలిసి తెలంగాణ భక్తులకు తిరుమల తిరుపతి దేవస్థానంలోమరింత మెరుగైన దర్శన సౌకర్యాలుకల్పించాలని అభ్యర్థించారు. ఈసందర్భంగా ఎంపీమాట్లాడుతూ..తిరుమలకి తెలంగాణ నుండి వచ్చే భక్తుల సంఖ్య ఎక్కువగా ఉంటుందని, వారి దర్శనం కోసం ప్రత్యేక కేటాయింపులు, సదుపాయాలు అవసరమని సూచించారు. భక్తులకు వెయ్యి నెంబర్ల కోటాను పెంచడం, ప్రత్యేక దర్శనం టోకెన్లు అందుబాటులోకి తీసుకురావాలని కోరగా.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఈ విషయంలో సహకరించి, భక్తుల సౌకర్యం కోసం అవసరమైన చర్యలు తీసుకుంటుందని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ హామీ ఆమె ఇచ్చారని అన్నారు.

# టిటి ఎల్ఎఫ్ ఆధ్వర్యంలో రెవెన్యూ అధికారికి వినతి పత్రం



**అగ్నిధారన్యూస్ కరీంనగర్/ గోదావరిఖని :** బుధవారం రోజు కరీంనగర్, ఆదిలాబాద్, మెదక్ మరియు నిజామాబాదు నియోజకవర్గం పరిధి లోని పట్టభద్రుల మరియు ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి దరఖాస్తు తిరస్కరణ గురించి కరీంనగర్ శాఖ ఆధ్వర్యంలో జిల్లా రెవిన్యూ అధికారికి వినతి పత్రం సమర్పించడం జరిగింది. ఈ సందర్భంగా టిటిఎల్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు మాసం రత్నాకర్ మాట్లాడుతూ... మా టిటిఎల్ఎఫ్ రాజ్యాంగ పరిరక్షణలో ఎక్కువ సంఖ్యలో నమోదు కార్యక్రమం లో బాధ్యతగా పలుపంచుకుంటూ విస్తృత స్థాయిలోనమోదు కార్యక్రమంలోపాల్గొంటు ఈ దాఫా ఎక్కువ సంఖ్యలో నమోదు ఉండేలా చూడడం జరిగిందని టిటిఎల్ఎఫ్ యు డైస్ నిబంధనలకు అనుకూలంగా దరఖాస్తుదారులనీ అనుమతి ఇవ్వాల్సిందిగా కోరుతున్నారు. ప్రైవేట్ అధ్యాపకులకు, ఉపాధ్యాయులకు టీచర్ ఎం.ఎల్.సి కి మొదటిసారిగా అవకాశం కల్పించిన ఎన్నికల సంఘానికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమం లో రాష్ట్ర ప్రధానకార్యదర్శి, కరీంనగర్ జిల్లా అధ్యక్షులు వేముల సుదర్శన్ రెడ్డి, మానకొండూర్ నియోజకవర్గం కన్వీనర్ లింగంపల్లి రమేష్, జిల్లా ఉపాధ్యక్షులు నల్లవెల్లి నాగరాజు, మరియు రాష్ట్ర నాయకులు వంగపల్లి రాజేశ్వర్, సముద్రాల లింగరావు, కళాశాలల బాధ్యులు చేన్నోజు రమణ తపాల్గొన్నారు.

# శ్రీ లక్ష్మీ నరసింహస్వామి సన్నిధిలో మంత్రి

### ఘనంగా స్వాగతం పలికిన ఆలయ సిబ్బంది

### ప్రత్యేక పూజలు చేసిన మంత్రి శ్రీధర్ బాబు



**అగ్నిధార(రామగిరి మండలం) :** పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం లోని సుందిళ్ల గ్రామంలో శ్రీ లక్ష్మీ నరసింహస్వామి దేవస్థానంలో భక్తి శ్రద్ధలతో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబు .శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి కరుణ కటాక్షాలు అందరి మీద ఉండాలి.అలాగే ప్రజలు సుఖ శాంతులతో ఉండాలి.శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి ఆశీస్సులతో రాష్ట్రంలో నియోజక వర్గంలో రైతులు పాడి పంటల తో తులతూగాలని మంత్రి శ్రీధర్ బాబు అన్నారు.అనంతరం శ్రీ విఖనస సుధర్మా సేవా సమితి ఆధ్వర్యములో సర్వకామప్రద సుదర్శన సహిత లక్ష్మి నృసింహ యాగ వైభవముకార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు పెద్ద మొత్తంలో పాల్గొన్నారు.

# తెలంగాణాలో ద్వైపాక్షిక సంబంధాలకు బల్గేరియా ఆసక్తి

### - ఐటి మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు



**అగ్నిధార న్యూస్ మంథని :** తెలంగాణాతో వాణిజ్య, సాంస్కృతిక రంగాల్లో ద్వైపాక్షిక సంబంధాలు నెలకొల్పేందుకు బల్గేరియా ఆసక్తితో ఉందని భారత్ లో ఆ దేశ రాయబారి డా.నికోలాయ్ యాంకోవ్ వెల్లడించారు.బుధవారం నాడు సచివాలయంలో ఐటీ, పరిశ్రమల మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు తో భేటీ అయ్యారు.ఆ దేశపు గౌరవ కాన్సులేట్, సుచిర్ ఇండియా ఇన్ ఫ్రా సిఇఓ డా. కిరణ్ కుమార్ ఆయనతో ఉన్నారు. ఇరు దేశాల మధ్య వాణిజ్య, పారిశ్రామిక పెట్టుబడులకు సంబంధించి ఒక కామన్ ప్లాట్ ఫామ్ ఏర్పాటు చేయాలన్న ప్రతిపాదనకు శ్రీధర్ బాబు అంగీకరించారు. నూతన ఆవిష్కరణలు, ఫార్మా, లైఫ్ సైన్సెస్ లో తమ రాష్ట్రంలో అద్భుతమైన ఎకోసిస్టమ్ ను అందుబాటులోకి తీసుకొచ్చామని శ్రీధర్ బాబు ఆయనకు వివరించారు. త్వరలో ఇరు దేశాల ప్రతినిధులతో ఒక సమావేశం ఏర్పాటు చేసి చర్చలు జరిపాలని శ్రీధర్ బాబు చేసిన ప్రతిపాదనకు డా.నికోలాయ్ యాంకోవ్ సంసిద్ధత వ్యక్తం చేసారు. సమావేశంలో ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి, ఎమ్మెల్యేలు చింతకుంట వెంకటరమణా రావు (పెద్దపల్లి), మందుల సామేల్ (తుంగతుర్తి), పరిశ్రమల శాఖ కమిషనర్ డా. మల్సూర్, టీజీఐఐసీ సిఇఓ వి. మధుసూదన్ లు కూడా పాల్గొన్నారు.

# డీ.జీ.ఎంకి ఏఐటీయూసీ నాయకుల సన్మానం



**అగ్నిధార(రామగిరి మండలం):** పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం రామగుండం అర్జీ త్రీ అడ్రియల లాంగ్ వాల్ ప్రాజెక్టు లో సూపర్నెండ్ఫ్ ఆఫ్ మైన్స్ నుండి డిప్యూటీ జనరల్ మేనేజర్ గా పదోన్నతి పొందిన కోరేం జనార్ధన్ ని సన్మానించిన ఏఐటీయూసీ బ్రాంచ్ సెక్రటరీ.ఎం.ఆర్.సి రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ కందికట్ల సమ్మయ్య,జాయింట్ సెక్రెటరీ రవికుమార్, బ్రాంచ్ ఆర్గనైజేషన్ సెక్రటరీ.మర్దన కిరణ్ కుమార్,పిట్ సెక్రటరీ ఇప్ప.గంగాధర్,అసిస్టెంట్ ఫిట్ సెక్రెటరీ. కుమార్, మైన్స్ కమిటీ నెంబర్స్. రవీందర్ రాథోడ్,శరత్, రవికుమార్ పాల్గొన్నారు

# చట్టసభలకు బ్యాలెట్ ఓటింగ్ ఉండదు

**. పిల్ ను కొట్టి వేసిన సుప్రీంకోర్టు**

**. జిల్లా ఎన్నికల అధికారి కోయ శ్రీ హర్ష వెల్లడి**




**అగ్నిధారన్యూస్ పెద్దపల్లి, నవంబర్ -27:**భారతదేశ చట్ట సభలకు జరిగే ఎన్నికలలో ఈవీఎంలను రద్దుచేసి బ్యాలెట్ ఓటింగ్ ప్రవేశపెట్టాలని సుప్రీంకోర్టులో వేసిన పబ్లిక్ ఇంట్రెస్ట్ లిటిగేషన్ (పిల్) ను కొట్టి వేస్తూ సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తులు విక్రమ్ నాథ్ , పి.బి.వరాలే తీర్పు ఇచ్చారని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఫిజికల్ బ్యాలెట్ ఓటింగ్ కావాలని సుప్రీంకోర్టులో మత ప్రచారకుడు డాక్టర్ కె.ఎ పాల్ వేసిన పబ్లిక్ ఇంట్రెస్ట్ లిటిగేషన్ ను విచారించిన న్యాయస్థానం, ఎన్నికలలో ఓటమి చెందిన వారు తప్పు పట్టడం మంచిది కాదని, ఎన్నికలలో గెలిచినప్పుడు ఉండని ఫిర్యాదులు, ఓడిపోతే మాత్రం ఈవిఎం లను ప్రశ్నించడం మంచిది కాదని తెలిపిందని జిల్లా ఎన్నికల అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## ఘనంగా రేవంత్ రెడ్డి సోదరుడి కుమార్తె వివాహం

**హైదరాబాద్ :** శంషాబాద్ లోని జిఎంఆర్ అరీనా కళ్యాణవేదికగా సీఎం రేవంత్ రెడ్డి సోదరుడి కుమార్తె వివాహం అంగరంగ వైభవంగా జరిగింది. రేవంత్ రెడ్డి సోదరుడు జగదీశ్వర్ రెడ్డి, రజిత దంపతుల కూతురు రుత్విక రెడ్డి, అభిజిత్ రెడ్డిల వివాహ మహోత్సవానికి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కతో పాటు.. మంత్రి సీతక్క, ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి, కాంగ్రెస్ నేతలు, పలువురు నేతలు హాజరయ్యారు. వధూవరులకు పుష్పగుచ్ఛాన్ని అందించి, శుభాకాంక్షలు తెలిపి వారిని నిండు మనసుతో ఆశీర్వదించారు.

## కేసీఆర్ హయంలోనే ఆదానీ ఒప్పందాలు

**హైదరాబాద్ :** బీఆర్ఎస్ హయాంలో అదానీకి తాము రెడ్ సిగ్నల్ చూపిస్తే రేవంత్ రెడ్డి రెడ్ కార్పెట్ వేసి ఆహ్వానిస్తున్నారని అదే తేడా అని కేటీఆర్ ప్రకటించడంపై కాంగ్రెస్ నేతలు విమర్శలు గుప్పిస్తున్నారు. బీఆర్ఎస్ హయాంలో పెద్ద ఎత్తున అదానీతో ఒప్పందాలు చేసుకున్నారని .. పెట్టుబడులకు రెడ్ కార్పెట్ వేశారని అంటున్నారు. దీనికి సంబంధించి కొన్ని ఆధారాలను సోషల్ మీడియాలో రిలీజ్ చేశారు. 2020-21లో యాదాద్రిలో పరమపూజ్య సోలార్ ఎనర్జీ పేరుతో ప్లాంట్ పెట్టేందుకు బీఆర్ఎస్ ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. ఇరవై ఐదు మెగావాట్ల మినీ హైడల్ ప్రాజెక్టు రూ. 746 కోట్లు పెట్టుబడిగా ప్రభుత్వమే ప్రకటించింది. తర్వాత అదే కంపెనీతో వంద మెగావాట్ల పవర్ పర్చేజ్ అగ్రిమెంట్ ను కూడా తెలంగాణ ప్రభుత్వం చేసుకుంది. ఈ కంపెనీ అదానీ సబ్సిడరీ. అదే సమయంలో అదానీకి గ్రూపు కంపెనీ అయిన ఆర్ఈజీఎల్ తో 110 మెగావాట్ల బొగ్గు ఆధారిత విద్యుత్ ఉత్పత్తి ఒప్పందాన్ని చేసుకున్నారు. ఈ వివరాలను కాంగ్రెస్ రిలీజ్ చేసింది. బీఆర్ఎస్ హయాంలో తెలంగాణలో అదానీ పలు రకాల పెట్టుబడులు పెట్టారు. మామిడిపల్లిలో అదానీ ఎల్బిట్ సిస్టమ్స్, మామిడిపల్లిలో మిస్సైల్ సెల్ మాన్యుఫ్యాక్చరింగ్ యూనిట్, కౌంటర్ డ్రోన్ మ్యాన్యుఫ్యాక్చరింగ్ యూనిట్, ముచ్చెర్లలో డాటా సెంటర్ కాంప్లెక్స్ ఇచ్చారన్నారు. అదానీకి చెందిన ఏరోస్పేస్ పార్క్ ను శంషాబాద్ దగ్గర ఏర్పాటు చేశారు. ఈ పార్క్ కోసం యూఏవీ ఫెసిలిటీ కల్పించారు. దీని వల్ల అదానీ ఏరో స్పేస్ పార్క్‌కు అదనపు ప్రయోజనాలు లభిస్తాయిని అంటున్నారు.అదానీ పలు రకాల ప్రాజెక్టులు కూడా బీఆర్ఎస్ హయాంలో చేపట్టింది. మూడు నేషనల్ హైవే ప్రాజెక్టులను అదాని గ్రూపు కాంట్రాక్ట్ దక్కించుకుంది. ఐదు వేల మెగావాట్ల పంప్డ్ స్టోరేజీ విద్యుత్ ప్రాజెక్టులకు బీఆర్ఎస్ హయాంలోనే ప్రతిపాదనలు అందాయని కాంగ్రెస్ పార్టీ స్పష్టం చేసింది. అదానీ పెట్టుబడులు న్యాయబద్దంగా ఉంటే తెలంగాణకు మేలేనని సీఎం రేవంత్ రెడ్డి చెబుతున్నారు. అదానీకి పెట్టుబడుల వల్ల తెలంగాణకు మేలే జరుగుతుంది. అందులో అవినీతి ఉంటే మాత్రం ఖచ్చితంగా ప్రశ్నించాల్సిందేనని.. కానీ న్యాయబద్దంగా టెండర్లలో దక్కించుకున్న వాటిని క్యాన్సిల్ చేయాలని డిమాండ్ చేయడం ఏమిటని ప్రశ్నిస్తున్నారు.

## హైదరాబాద్‌లో వరుస అగ్ని ప్రమాదాలు

**హైదరాబాద్ :** హైదరాబాద్ నగరంలో వరుస అగ్నిప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. మంగళవారం మధ్యాహ్నం జీడిమెట్లలోని ఫ్యాబ్స్ పరిశ్రమలో భారీ అగ్ని ప్రమాదం చోటు చేసుకోగా.. దాదాపు రూ.100 కోట్ల మేర ఆస్తి నష్టం వాటిల్లింది. ప్రమాదం ధాటికి మంటలు ఆకాశానికి ఎగబాకాయి. వీటిని అదుపు చేయడానికి అగ్నిమాపక సిబ్బందికి తలకు మించిన భారంగా మారింది. ఎట్టకేలకు అదే రోజు అర్ధరాత్రి సమయానికి మంటలు అదుపులోకి వచ్చాయి. దీంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. ఈ ఘటన ఇంకా కళ్లముందు మెదులుతుండగానే మణికొండ పరిధిలోని పుప్పాలగూడలో మరో అగ్నిప్రమాదం జరిగింది.మణికొండ, రామంతపూర్‌లోని ఈఐపీఎల్ అపార్ట్‌మెంట్‌లోని 9వ అంతస్తులోని ఓ ఫ్లాట్‌లో మూడురోజుల క్రితం గృహప్రవేశం జరిగింది. సంతోష్ అనే వ్యక్తి కుటుంబ సభ్యులతో గృహ ప్రవేశం చేశారు. ఈ సందర్భంగా కలశం వెలిగించి.. అంతా నిద్రపోయారు. అక్కడ వెలిగించిన దీపం బుధవారం తెల్లవారు జామున కిందపడింది. దీంతో మంటలు అంటుకోవడంతో ఈ ప్రమాదం చోటుచేసుకుంది. గమనించిన సంతోష్ కుటుంబం ఇంట్లో గ్యాస్ స్టౌవ్‌ను ఆఫ్ చేసి, వెంటనే కిందకు పరుగులు తీశారు. అపార్ట్‌మెంట్ వాసులు కూడా భయంతో బయటకు పరుగులు తీశారు. అనంతరం ఫైర్ స్టేషన్‌కు సమాచారం అందించారు.

## కల్తీ ఆహార ఘటనపై హైకోర్టు సీరియస్

**హైదరాబాద్ :** తెలంగాణలో సంచలనంగా మారిన నారాయణపేట జిల్లా మాగనూర్‌లో వారంలో మూడుసార్లు ఫుడ్ పాయిజినింగ్ అవ్వడంపై హైకోర్టు సీరియస్ అయ్యింది. వారం వ్యవధిలో మూడుసార్లు భోజనం వికటిస్తే అధికారులు నిద్రపోతున్నారా ప్రశ్నించింది. ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజనంలో నాణ్యత పాటించడం లేదంటూ దాఖలైన ప్రజా ప్రయోజన వ్యాజ్యంపై విచారణ సందర్భంగా హైకోర్టు సీరియస్ అయ్యింది. ఫుడ్ కంటామినేట్ అవ్వడం చాలా సీరియస్ అంశమన్న సీజే... పిల్లలు చనిపోతే కానీ స్పందించరా అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారుల నిర్లక్ష్యానికి ఇది నిదర్శనమన్న హైకోర్టు... ప్రభుత్వం కూడా దీన్ని సీరియస్‌గా తీసుకోవడం లేదని ఆక్షేపించారు. మాగనూర్ ఫుడ్ పాయిజినింగ్ ఇష్యూపై వారంలో కౌంటర్ దాఖలు చేస్తామన్న ప్రభుత్వ న్యాయవాదిపై కూడా హైకోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. జిల్లా కేంద్రంలో ఉండే అధికారిని సంప్రదించి వివరాలు సేకరించడానికి వారం వ్యవధి ఎందుకు అని ప్రశ్నించింది. హైకోర్టు ఆదేశాలు ఇస్తేనే అధికారులు పనిచేస్తారా అంటు అసహనం వ్యక్తం చేసింది. నాన్ బెయిలబుల్ వారెంట్ జారీ చేస్తే 5 నిమిషాల్లో హాజరవుతారని మండిపడింది. అధికారులకు కూడా పిల్లలున్నారని... మానవతా దృక్పథతంతో వ్యవహరించాలని చీవాట్లు పెట్టింది. భోజన విరామం తర్వాత ఈ ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు అందిస్తామని ఏఏజీ చెప్పడంతో విచారణ వాయిదా వాయిదా పడింది. ఈ కేసులో పిటిషనర్ తరఫున సీనియర్ న్యాయవాది చిక్కుడు ప్రభాకర్ వాదనలు వినిపించారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో తరచూ భోజనం తిన్న విద్యార్థులు ఇలా ఆసుపత్రిపాలవుతున్నారని కోర్టుకు వివరించారు.

## మేయర్ వెర్సస్ ఎంఐఎం.. ఎమ్మెల్సీ బేగ్

**హైదరాబాద్ :** హైదరాబాద్ మహా నగరంలోని హోటళ్లు, రెస్టారెంట్లలో నాణ్యత కొరవడింది. బిర్యానీలో బొద్దింక, బల్లి దర్శనమిచ్చాయంటూ ఈ మధ్య తరచూ వార్తల్లో చూస్తున్నాం. మొన్నటికి మొన్న బావర్చిలో కస్టమర్ బిర్యానీ తింటుండగా.. సిగరెట్ పీక కనిపించిన సంఘటన చోటు చేసుకుంది. ఈ క్రమంలోనే నగరంలోని హోటళ్లు, రెస్టారెంట్లపై జీహెచ్ఎంసీ ఫోకస్ చేసింది. ఇటీవల జీహెచ్ఎంసీ మేయర్ విజయలక్ష్మి ఫుడ్ సేఫ్టీ అధికారులతో కలిసి పాతబస్తీలోని హోటళ్లు, రెస్టారెంట్లు

# టిటి ఎల్ఎఫ్ ఆధ్వర్యంలో రెవెన్యూ అధికారికి వినతి పత్రం




**అగ్నిధారన్యూస్ కరీంనగర్/ గోదావరిఖని**
బుధవారం రోజు కరీంనగర్, ఆదిలాబాద్, మెదక్ మరియు నిజామాబాదు నియోజకవర్గం పరిది లోని పట్టభద్రుల మరియు ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి దరఖాస్తు తిరస్కరణ గురించి కరీంనగర్ శాఖ ఆధ్వర్యంలో జిల్లా రెవిన్యూ అధికారికి వినతి పత్రం సమర్పించడం జరిగింది. ఈ సందర్భంగా టిటిఎల్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు మాసం రత్నాకర్ మాట్లాడుతూ... మా టిటిఎల్ఎఫ్ రాజ్యాంగ పరిరక్షణలో ఎక్కువ సంఖ్యలో నమోదు కార్యక్రమం లో బాధ్యతగా పలుపంచుకుంటూ విస్తృత స్థాయిలోనమోదు కార్యక్రమంలోపాల్గొంటు ఈ దాఫా ఎక్కువ సంఖ్యలో నమోదు ఉండేలా చూడడం జరిగిందని టిటిఎల్ఎఫ్ యు డైస్ నిబంధనలకు అనుకూలంగా దరఖాస్తుదారులనీ అనుమతి ఇవ్వాల్సిందిగా కోరుతున్నారు. ప్రైవేట్ అధ్యాపకులకు, ఉపాధ్యాయులకు టీచర్ ఎం.ఎల్.సి కి మొదటిసారిగా అవకాశం కల్పించిన ఎన్నికల సంఘానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం లో రాష్ట్ర ప్రధానకార్యదర్శి, కరీంనగర్ జిల్లా అధ్యక్షులు వేముల సుదర్శన్ రెడ్డి, మానకొండూర్ నియోజకవర్గం కన్వీనర్ లింగంపల్లి రమేష్, జిల్లా ఉపాధ్యక్షులు నల్లవెల్లి నాగరాజు, మరియు రాష్ట్ర నాయకులు వంగపల్లి రాజేశ్వర్, సముద్రాల లింగరావు, కళాశాలల బాధ్యులు చేన్నోజు రమణ తదితరులు పాల్గొన్నారు.

# ముత్తారం లో మిర్చి చిల్లింగ్ యూనిట్ ఏర్పాటు...

**. రైతులు లాభదాయక మిర్చి పంట వైపు దృష్టి సారించాలి**

**. 40 లక్షల రూపాయల పెట్టుబడి**

**. మహిళా సంఘాల ద్వారా చిల్లింగ్ యూనిట్ ఏర్పాటు**

**. ఎన్.ఐ.ఎఫ్.టి.ఎం ప్రతినిధులతో సమావేశం**

**. జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**







**అగ్నిధారన్యూస్,పెద్దపల్లి, నవంబర్-** ముత్తారంలో పైలెట్ ప్రాజెక్టు కింద మహిళా సంఘాలచే మిర్చి చిల్లింగ్ యూనిట్ ఏర్పాటుకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. బుధవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ఎన్.ఐ.ఎఫ్.టి.ఎం ప్రతినిధులతో ముత్తారంలో మిర్చి చిల్లింగ్ యూనిట్ ఏర్పాటు పై జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ తో కలిసి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ..నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఫుడ్ టెక్నాలజీ మేనేజ్మెంట్ (ఎన్.ఐ.ఎఫ్.టి.ఎం) వారి సహకారంతో ముత్తారం లో మహిళా సంఘాల ద్వారా 40 లక్షల పెట్టుబడితో మిర్చి పౌడర్, సాస్ తయారీ యూనిట్ ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. మిర్చి చిల్లింగ్ యూనిట్ ఏర్పాటుకు 20 లక్షల రూపాయలు ఎన్.ఐ.ఎఫ్.టి.ఎం సంస్థ నుండి అందజేస్తారని, మరో 20 లక్షల రూపాయలు మహిళా సంఘాల ద్వారా బ్యాంకు లింకేజీ తో యూనిట్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సంబంధిత అధికారులకు సూచించారు. ముత్తారం, అడవి శ్రీరాంపూర్, ఓడెడు, సీతంపేట గ్రామాలలో 750 మంది స్వశక్తి మహిళా సంఘాల సభ్యులను గుర్తించి, వారిని వరి పంట నుంచి మిర్చి పంట సాగు దిశగా ప్రోత్సహించాలని కలెక్టర్ తెలిపారు. మిర్చి యూనిట్ ఏర్పాటు ద్వారా రైతులను కూడా లాభసాటి పంటల దిశగా దృష్టి సారించేలా చర్యలు చేపట్టాలని అన్నారు. మిర్చి పంట పండించడం వల్ల రైతులకు అధిక ఆదాయం లభించే అవకాశం ఉందని, మిర్చి యూనిట్ ఏర్పాటు పరిసర ప్రాంతాల్లో రైతులు వారి నుంచి విడిచి పంట సాగుకు డైవర్ట్ అయ్యే విధంగా వ్యవసాయ అధికారులు అవగాహన కల్పించాలని ,రైతులు పండించే పంటకు మంచి మార్కెట్ సౌకర్యం ఉండేలా చర్యలు తీసుకుంటామని, నిర్దిష్టమైన మిర్చి రకం పంట సాగు వల్ల రైతులకు అధిక లాభం చేకూరుతుందని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి రవీందర్, జిల్లా వ్యవసాయ అధికారి ఆదిరెడ్డి, లీడ్ బ్యాంకు మేనేజర్ వెంకటేష్ ,జిల్లా ఉద్యానవన శాఖా అధికారి జగన్ మోహన్ రెడ్డి,ఏజిఎం నాబార్డ్ జయ ప్రకాష్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# సీఎం సభ స్థల పరిశీలన

## . డిసెంబర్ 4న ముఖ్యమంత్రి పర్యటన





**. 9 వేల మంది అభ్యర్థులకు నియామక పత్రాలు**

**. ముఖ్యమంత్రి సభ స్థలాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**. ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు**

**అగ్నిధారన్యూస్,పెద్దపల్లి, నవంబర్-** పెద్దపల్లి జిల్లాలో డిసెంబర్ 4న నిరుద్యోగ యువతతో రాష్ట్ర ముఖ్యమంత్రి పెద్దపల్లిలో జరుగునున్న విజయోత్సవ సభస్థలం సమీకృత జిల్లా కలెక్టరేట్ ఎదురుగా పెద్ద కల్వల గ్రామ పరిధిలో ఉన్న ఖాళీ స్థలాన్ని స్థానిక ఎమ్మెల్యే విజయరమణారావుతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. విజయోత్సవ సభకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హాజరు కానున్నారని, ఈ సభలో గ్రూప్ 4, ఇతర వివిధ పోటీ పరీక్షలకు కింద ఎంపికైన 9 వేల మది అభ్యర్థులకు ఉద్యోగ నియామక పత్రాలను అందజేయడం జరుగుతుందని ఎమ్మెల్యే తెలిపారు. ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో సభ నిర్వహణకు పెద్ద కాల్వలోనీ ఖాళీ స్థలాన్ని ఎంపిక చేసినట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. జిల్లాలోనీ ఉన్నతాధికారులు అప్రమత్తంగా ఉంటూ ముఖ్యమంత్రి పర్యటన విజయవంతం అయ్యేలా కృషి చేయాలని కలెక్టర్ సూచించారు. ఈ పర్యటనలు పెద్దపల్లి రెవెన్యూ డివిజన్ అధికారి బి.గంగయ్య, పెద్దపల్లి ఏసిపి గజ్జి కృష్ణ, మున్సిపల్ కమిషనర్ వెంకటేష్, తహసిల్దార్ రాజ్ కుమార్, ఈఈ ఆర్ బీ భావ్ సింగ్,సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఇథనాల్ పరిశ్రమ పనులకు బ్రేక్

**అదిలాబాద్ :** నిర్మల్ జిల్లాలోని దిలావర్‌పూర్‌లో ఏర్పాటు చేస్తున్న ఇథనాల్ పరిశ్రమ వివాదంలో కీలక అప్‌డేట్ వచ్చింది. ఈ పరిశ్రమను వ్యతిరేకిస్తూ స్థానికులు కొన్నిరోజుల నుంచి ఆందోళన చేస్తున్నారు. ప్రజా స్పందన చూసి పునరాలోచనలో ప్రభుత్వం పడ్డట్టు తెలుస్తోంది. దీంతో రంగంలోకి దిగిన కలెక్టర్ ఇథనాల్ పరిశ్రమ పనులు నిలిపివేయాలని ఆదేశించారు. అక్కడ పనులు స్థితి, ప్రజల అభిప్రాయాలు ఇతర అంశాలతో సమగ్ర నివేదికను ప్రభుత్వానికి అందజేశారు. ఇక ప్రభుత్వం ఎలాంటి నిర్ణయం తీసుకుంటోందో చూడాలి. ఇథనాల్ ఫ్యాక్టరీ ఏర్పాటు వ్యతిరేకిస్తూ నిర్మల్ జిల్లాలో ఆందోళనలు కొనసాగుతున్నాయి.

## మోసాలు, 66 అబద్ధాలతో కాలం వెల్లదీస్తున్న కాంగ్రెస్ పార్టీ

**హైదరాబాద్ :** తెలంగాణ రాష్ట్రంలో పాలన-పరిపాలన తీరులో కాంగ్రెస్-బీఆర్ఎస్ పార్టీది ఒకే పంథా కొనసాగిస్తూ, కేవలం ప్రజలను నమ్మించేందుకు విమర్శలు-ప్రతివిమర్శలకు పరిమితమవుతున్నాయని బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ ఎన్.వి.ఎస్.ఎస్. ప్రభాకర్ విమర్శించారు. బీఆర్ఎస్ హయాంలో ఐ-ంచీ వసూళ్లకు పాల్పడితే.. కాంగ్రెస్ ప్రభుత్వం ఖీ-ంచీ వసూళ్లు చేస్తోందంటూ ఆరోపణలు గుప్పించారు. రాహుల్ గాంధీకి ఎడమ కన్ను కేసీఆర్ అయితే.. కుడికన్ను రేవంత్ రెడ్డిలా వ్యవహరిస్తున్నా రని ఎద్దేవా చేశారు. నాడు మియాపూర్ భూముల వ్యవహారం, మూసీ సుందరీకరణ, ప్రాజెక్టులకు భూసేకరణ, పార్టీ ఫిరాయింపులు, డ్రగ్స్ కేసుల్లో విమర్శలకు మాత్రమే పరిమితమై, ప్రజలను మోసం చేసేలా బీఆర్ఎస్-కాంగ్రెస్ పార్టీలు కాలం వెల్లదీస్తున్నాయని మండిపడ్డారు. బీఆర్ఎస్ ఆలోచన మార్గంలోనే కాంగ్రెస్ పార్టీ పరిపాలన కొనసాగిస్తుందని దుయ్యబట్టారు. అప్పుడు కేసీఆర్ ఫాంహౌస్ నుంచి పాలన చేస్తే.. ఇప్పుడు రేవంత్ రెడ్డి ఢిల్లీ వెళ్లి పరిపాలన చేస్తున్నారని విమర్శించారు. ఆదానీకి సంబంధించిన డొనేషన్ ను తిరస్కరించామని చెబుతున్న సీఎం రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ వ్యవహారాన్ని ఎండగట్టారు. తెలంగాణ రాష్ట్ర ఖజానాతో నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టు కుంగడానికి కారకులైన కాంట్రాక్టర్ల నుంచి తీసుకున్న డొనేషన్లను రేవంత్ రెడ్డి ఎందుకు వాపస్ ఇవ్వలేదంటూ ప్రశ్నించారు. రాష్ట్రంలో అనేక ప్రాంతాల్లో చెరువులను ఆక్రమించి, రియల్ ఎస్టేట్ వ్యాపారంగా మార్చి కోట్లాది రూపాయల దండుకున్న ఆక్రమణదారులు, బిల్డర్ల నుంచి వచ్చిన విరాళాలను కాంగ్రెస్ ప్రభుత్వం తిరిగి ఎందుకు ఇవ్వలేదంటూ ప్రశ్నించారు. బిజెపి తెలంగాణ రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో డాక్టర్ ఎన్.వి.ఎస్.ఎస్. ప్రభాకర్ మాట్లాడారు. ఈ సందర్భంగా 6 మోసాలు, 66 అబద్ధాలతో కాలం వెల్లదీస్తున్న కాంగ్రెస్ పార్టీ అసమర్థతను, వైఫల్యాల పాలనపై తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. ఇందిరమ్మ రాజ్యమంటే.. బీర్లు అమ్ముకోవడం.. భూములు అమ్ముకోవడం. కూలగొట్టడం.. కొల్లగొట్టడం. దోచుకోవడం.. దాచుకోవడమేనంటూ అభివర్ణించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాది పాలనపై ప్రజాక్షేత్రంలో చర్చకు సిద్ధమా అని సీఎం రేవంత్ రెడ్డికి సవాల్ విసిరారు.కాంగ్రెస్-బీఆర్ఎస్ పార్టీలు ఒకరినొకరు విమర్శించుకుంటూ, ప్రజలను నమ్మించే ప్రయత్నం చేస్తూ కాలం వెల్లదీస్తున్నారని విమర్శించారు.మేమే అధికార పార్టీ అన్నట్లుగా కాంగ్రెస్.. మేమే ప్రతిపక్ష పార్టీ అన్నట్లుగా బీఆర్ఎస్ నాయకులు ఒకరికొకరు విమర్శించుకుంటున్నారు. కాంగ్రెస్ పార్టీ తొలి ఏడాది పరిపాలించిన తీరు, తీసుకున్న నిర్ణయాలు, చేస్తున్న పనులు.. గత బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వచ్చాక తొలి ఏడాది చేసిన పనులు, నిర్వహణ అంశాలు పరిశీలిస్తే.. బీఆర్ఎస్ అడుగుల్లో, ఆలోచనల్లోనే కాంగ్రెస్ పార్టీ ముందుకెళ్తున్నట్లుగా ప్రతి సంఘటనలో కనపడుతున్నదన్నారు..నాడు బీఆర్ఎస్ ప్రభుత్వం సకల జనుల సర్వే చేస్తే...నేడు కాంగ్రెస్ ప్రభుత్వం కుల గణన అంటున్నది.గత బీఆర్ఎస్ ప్రభుత్వం.. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో కాంగ్రెస్ నాయకుల అక్రమాలపై విచారణ జరిపించి, దోషులను జైలుకు తరలిస్తామని చెప్పింది. నేడు కాంగ్రెస్ ప్రభుత్వం బీఆర్ఎస్ హయాంలో జరిగిన ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో దోషులను వదలిపెట్టేది లేదంటూ ప్రకటించారన్నారు..ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం అక్రమాల్లో దొంగలను ఎట్టి పరిస్థితుల్లో వదిలిపెట్టేది లేదని గత సీఎం కేసీఆర్ ప్రకటిస్తే.. కాళేశ్వరం కుంగింది.. కారకులెవ్వరో తెలిసింది.. కాంట్రాక్టర్లను వదలిపెట్టం.. విచారణ జరిపించి మంత్రులు, ముఖ్యమంత్రులెవ్వరినైనా వదిలిపెట్టమని రేవంత్ రెడ్డి మాట్లాడారు.డ్రగ్స్ మాఫియా, మియాపూర్ భూముల వ్యవహారంలో బీఆర్ఎస్ ప్రభుత్వం మాదిరిగానే ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం అదే తీరును ప్రదర్శిస్తున్నది. డ్రగ్స్ కేసు, మియాపూర్ భూముల వ్యవహారం, ఓటుకు నోటు కేసుతో సహా అనేక కేసుల్లో విచారణ సంఘాలు నత్తనడకన నడుస్తూ కాలం వెల్లదీస్తూ దాటవేసే ధోరణిలో వెళ్తున్నాయి.రాష్ట్రంలో అప్పులు చేస్తూ ప్రభుత్వాన్ని నడిపించిన కేసీఆర్ పంథాలోనే రేవంత్ రెడ్డి నడుస్తున్నారని విమర్శించారు..నాడు కేసీఆర్.. మూసీ సుందరీకరణ చేసి.. ట్యాంక్ బండ్ ను కొబ్బరినీళ్లలా నింపుతామంటే.. నేడు రేవంత్ రెడ్డి మూసీ ప్రక్షాళన చేస్తామంటున్నారు.

Printed Published Edited and Owned by Chegonda Ravikumar Yadav.Printed at Sri Laxmi Printing Press H.NO.4_6_157 Peddapalli Pin co.505172 State Telangana
TITLE CODE:TELTEL02040 EDITOR: Chegonda Ravikumar Yadav Contact Number.8008817828. Email.agnidharanews@gmail.com http://www.agnidharanews.com